http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 15 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## నా రిమోట్ కంట్రోల్ ప్రజలే

- 'నేను శివభక్తుణ్ని.. ఆ విషాన్ని నేను హరించేస్తా'
- 'నేను ఇలా మాట్లాడితే మోదీ మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది
- నన్ను ఎంత దూషించినా పట్టించుకోను. ఎందుకంటే నేను శివుని భక్తుడిని
- దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు.
- నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను.
- కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టింది
- ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడింది
- పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టింది

# హైకమాండ్‌దే నిర్ణయం

- అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై సీఎం సమీక్ష
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి
- పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి
- నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి
- కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది




హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమీక్ష చేపట్టారు. ఆదివారం (సెప్టెంబర్ 14వ తేదీ) జూబ్లీహిల్స్ ఎన్నికపై పలువురు కాంగ్రెస్ నేతలతో చర్చిస్తున్నారు. దీనికి పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ మంతరులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్‌లతో సర్వే ఏజెన్సీల నుంచి పలువురు హాజరయ్యారు. ఈ నెలాఖరులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పనులు , అభ్యర్థి ఎంపిక పై మంత్రులతో సీఎం చర్చిస్తున్నారు. జూబ్లీహిల్స్ రేసులో నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, అంజన్ కుమార్ యాదవ్‌లు పోటీలు ఉన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సీక్రెట్ సర్వే రిపోర్ట్‌ను సీఎంకు అందజేశారు పీసీసీ చీఫ్ దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి. పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి.కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది. - మిగతా3లో

## వ్యూహం మారింది..

# గేరు మార్చింది

- వారి విషయంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్..
- ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కారు పార్టీ గేర్ మారుస్తోంది
- ఇప్పటికే అసెంబ్లీలో.. సుప్రీంకోర్టులో పోరాటం చేస్తోన్న బీఆర్ఎస్..
- ఇప్పుడు ప్లాన్-సితో ప్రజల్లోనూ తేల్చుకునేందుకు సిద్ధమైంది
- అనర్హత ఎమ్మెల్యేల విషయంలో వ్యూహం మార్చి..
- వాళ్ల వాళ్ల నియోజకవర్గాల్లోనే సభలు స్టార్ట్ చేయడం ఆసక్తి రేపుతోంది.




హైదరాబాద్

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను వదిలిపెట్టేదే లేదంటోంది బీఆర్ఎస్. అన్ని వైపుల నుంచి ఒత్తిడి తెచ్చి.. కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇప్పటివరకు అసెంబ్లీ వేదికగా కొట్లాడడం.. సుప్రీంకోర్టులో న్యాయం పోరాటం చేయడం ద్వారా ప్లాన్-ఏ, ప్లాన్-బిని అమలు చేసింది. ఇప్పుడు.. నీ ఇంటికొస్తా.. నీ నట్టింటికొస్తా అన్నట్లు.. ప్లాన్-సితో.. ఏకంగా ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనే తాడోపేడో తేల్చుకునేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే.. ముందుగా.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల గడ్డ నుంచి గర్జన స్టార్ట్ చేసింది. గద్వాల గర్జన సభకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కృష్ణమోహన్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. పార్టీ మార్పుపై గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలను - మిగతా3లో



## నేటి నుంచి తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు బంద్

- ఫీజు రీయయింబర్స్‌మెంట్ బకాయిల నిలిపివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అసోసియేషన్..
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల
- నేటి నుంచి విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో నేటి(సోమవారం, సెప్టెంబర్ 15వ తేదీ) నుంచి ఉన్నత విద్యాసంస్థలను బంద్ చేస్తున్నట్లు రాష్ట్ర హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్ అసోసియేషన్ వెల్లడించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. నేటి నుంచి విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపునిచ్చింది. డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, - మిగతా3లో



### నా మేధస్సు.. విలువ నెలకు

## రూ.200 కోట్లు..

- నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు
- తన ఆలోచనలు రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తప్ప.. జేబులు నింపుకొనేందుకు కాదు
- 'నేను డబ్బు కోసం ఇలా చేస్తున్నానని మీరు అనుకుంటున్నారా?
- నిజాయతీతో ఎలా సంపాదించాలో నాకు తెలుసు.
- నాకూ ఓ కుటుంబం, ఇల్లు ఉంది
- నేను సాధువును కాదు.. రాజకీయ నాయకుడిని.

## ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రమే నిర్వహిస్తోంది




- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారు
- రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు
- ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు

సికింద్రాబాద్

హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రం నిర్వహిస్తోందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు.. అప్పటి ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర భాజపా నేతలు**

కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఈనెల 17న ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు హాజరుకానున్నారు.



### అస్సాంలో భూకంపం..

## 5.8 తీవ్రతతో ప్రకంపనలు

- భూకంప తీవ్రతకు పలు ఇళ్లు స్వల్పంగా ఊగినట్టు సమాచారం.
- ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అస్సాం అధికారులు వెల్లడి
- మేఘాలయ, మణిపుర్, త్రిపుర రాష్ట్రాల ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ప్రకంపనలు

# నా రిమోట్ కంట్రోల్ ప్రజలే

**దిస్పూర్:** తనపై,తన తల్లి హీరాబెన్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను శివభక్తుణ్ని.. కాంగ్రెస్ విమర్శల విషాన్ని హరించేస్తా'అని స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ అసోంలో దరంగ్ జిల్లాలో ఆదివారం వేలకోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'నేను ఇలా మాట్లాడితే మోదీ మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది. నన్ను ఎంత దూషించినా పట్టించుకోను. ఎందుకంటే నేను శివుని భక్తుడిని.. విమర్శల విషాన్ని హరించేస్తా. గాయకుడు భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడం మంచి నిర్ణయమా కాదా? కానీ ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీ అవమానించింది' అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు. దీనికి ముందు దరంగ్ జిల్లాలోని మంగల్‌డోయ్‌లో రూ.6,300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దరంగ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణంతో పాటు, నర్సింగ్ కాలేజీ, జీఎన్ఎమ్ పాఠశాలను ప్రారంభించారు.



### నా రిమోట్ కంట్రోల్ వాళ్లే

కానీ దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు. నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను. అందుకే వాళ్లే నా యజమానులు, నా దేవతలు, నా రిమోట్ కంట్రోల్. నాకు వేరే రిమోట్ కంట్రోల్ లేదు' అని స్పష్టం చేశారు.

### చర్చకు దారితీసిన మోదీ రిమోట్ కంట్రోల్ వ్యాఖ్యలు ?

అయితే, అస్సాం సభలో ప్రధాని మోదీ మరోసారి'రిమోట్ కంట్రోల్' వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను అప్పటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ రిమోట్ కంట్రోల్ చేశారని మోదీ ఆరోపించారు. అలాగే, ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గాంధీ కుటుంబం రిమోట్ కంట్రోల్‌లో ఉన్నారని కూడా విమర్శించారు.

2019లో ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రముఖ అస్సామీ సంగీత కళాకారుడు భూపెన్ హజారికాకు భారతరత్న అవార్డ్‌తో సత్కరించింది. ఆ అవార్డుపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు గుప్పించారు. మోదీ గాయకులకు, నర్తకులకు అవార్డు ఇస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగడంతో ఖర్గే క్షమాపణలు చెప్పారు. ఖర్గే.. భూపెన్ హాజారికాను ఉద్దేశిస్తూ చేసిన విమర్శలను రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మ తనతో ప్రస్తావించినట్లు మోదీ తాజాగా సభలో గుర్తు చేశారు.

### దేశ వ్యతిరేక శక్తులను కాంగ్రెస్ రక్షిస్తోంది..: మోదీ

'1962లో చైనాతో యుద్ధం తర్వాత అప్పుడు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఈశాన్య ప్రాంత ప్రజలకు చేసిన గాయాలు నేటికీ మానిపోలేదు. ప్రస్తుత తరం కాంగ్రెస్ ఆ గాయాలపై ఇప్పటికీ ఉప్పు చల్లుతుంది' అని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడిందన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టిందన్నారు. కానీ, హస్తం పార్టీ మాత్రం మన సైన్యానికి కాకుండా దాయాది దేశంలోని సైన్యానికి మద్దతిస్తోందన్నారు. పాక్ అబద్ధాలు కాంగ్రెస్ అజెండాలుగా మారుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆక్రమణదారులకు, దేశ వ్యతిరేకులకు ఆ పార్టీ రక్షణ కవచంగా మారిందంటూ.. వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

### అవును.. ఖర్గే అనుచితంగా మాట్లాడారు

అవును. భారత ప్రభుత్వం ఈ దేశపు ముద్దుబిడ్డ అస్సాం గర్వకారణం భూపేన్ హజారికాను భారతరత్నతో సత్కరించిన రోజున కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అనుచిత వ్యాఖ్యలు చేశారు. మోదీ ఈ అవార్డును 'గాయకులు, నృత్యకారులకు'ఇచ్చారని అన్నారంటూ అస్సాం సభలో మోదీ గుర్తు చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో.. బీజేపీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి చర్చించారు. ఇటీవల రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రలో మోదీని, మోదీ తల్లిని కొందరు దూషించినట్లుగా ఓ వీడియోను విడుదల చేసింది. ఆ సమయంలో ఆ వీడియోపై ..మోదీ స్పందిస్తూ.. కాంగ్రెస్ తన తల్లి హీరాబెన్‌ను రాజకీయాల్లోకి లాగడం సరైందికాదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా బీహార్ కాంగ్రెస్ విభాగం సోషల్ మీడియాలో ఓ ఏఐ వీడియోను పోస్టు చేసింది. ఆ వీడియోను మోదీ, తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి ఉండటం తీవ్ర దుమారం రేగింది. కాంగ్రెస్ తనని వ్యక్తిగత హననం చేయడంపై ఇవాళ అస్సాంలో మోదీ స్పందించారు.

## భోపాల్ '90 డిగ్రీల' వంతెనకు పోటీగా

# నాగపూర్ 'బాల్కనీ ఫ్లైఓవర్'





నాగ్‌పూర్:మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో 90 డిగ్రీల మలుపుతో నిర్మించిన వింతైన ఫ్లైఓవర్ వార్తల్లో నిలిచింది. దీనిపై వెళ్లే వాహనదారులు తికమకపడటం ఖాయం అనిపించేలా దానిని నిర్మించారు. ఇప్పుడు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోనూ ఇలాంటి అద్భుతాన్నే నిర్మించారు. ఈ తాజా ఇంజినీరింగ్ పరిజ్ఞానం ఇప్పుడు అందరి దృష్టిని అలరిస్తోంది. నాగ్‌పూర్‌లో నిర్మాణంలో ఉన్న ఈ ఫ్లైఓవర్ అశోక్ చౌక్ సమీపంలోని ఒక ఇంటి బాల్కనీ భాగం గుండా వెళ్లడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్థానికులు దీనిని ఎనిమిదవ అద్భుతం అని అంటున్నారు. భారత జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్‌ఏఐ), నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లు ఒక ఇంటి బాల్కనీ గుండా ఈ నిర్మాణం చేపట్టేముందు ఎందుకు దీనిని గమనించేలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ బాల్కనీ ఫ్లైఓవర్ గురించి ఇంటి యజమాని ప్రవీణ్ పాత్రే, అతని కుమార్తె సృష్టితో పాటు సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే మోహన్ మేట్‌లు మీడియాతో మాట్లాడారు.పాత్రే, అతని కుమార్తె తెలిపిన వివరాల ప్రకారం.. వారి కుటుంబం ఆరు తరాలుగా ఆ ఇంట్లో నివసిస్తోంది. ఈ ఆస్తి దాదాపు 150 సంవత్సరాల నాటిది. ఈ ఇంటిని 25 సంవత్సరాల క్రితం పునరుద్ధరించారు. కాగా ఫ్లైఓవర్ తమ బాల్కనీని ఆనుకంటూ వెళ్లడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, భద్రతా ప్రమాదాల గురించి ఆందోళన చెందడం లేదని వారు అన్నారు. అయితే ఈ ఇంటి ప్లాన్‌కు ఆమోదం ఉందా? అని అడిగినప్పుడు వారు తప్పించుకునే సమాధానం ఇచ్చారు. 9.2 కిలోమీటర్ల మేర ఈ ఫ్లైఓవర్‌ను ఎన్‌హెచ్‌ఏఐ పర్యవేక్షణలో రూ. 998 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ వివాదంపై అధికారులు మాట్లాడుతూ దీనిపై ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్‌కు తెలియజేశామన్నారు. ఈ అనధికార నిర్మాణాన్ని కూల్చివేయడం నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత అని అన్నారు. కాగా సౌత్ నాగ్‌పూర్ ఎమ్మెల్యే మోహన్ మేట్ మాట్లాడుతూ ఈ ఫ్లైఓవర్ విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం ఆశ్చర్యపరిచిందన్నారు. దీనికి కారకులైనవారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం బాల్కనీకి చేరుకునే ముందుగానే సంబంధింత అధికారులు నోటీసు జారీ చేసి, నిర్మాణాన్ని తొలగించి ఉండాల్సిందని ఆయన అన్నారు.

# అమెరికాకు షాకిచ్చిన చైనా..

# చర్చల వేళ రెండు దర్యాప్తులు మొదలు..!

ఇంటర్నెట్‌డెస్క్: ఎప్పుడూ చైనాపై ఏదో ఒక దర్యాప్తు మొదలుపెట్టామని అమెరికా చెప్పడం సర్వ సాధారణంగా చూస్తుంటాం. కానీ, ఈ సారి సీను రివర్స్ అయింది. వాషింగ్టన్ రెండు అంశాల్లో తప్పుడు విధానాలు అవలంభిస్తోందంటూ.. బీజింగ్ రెండు దర్యాప్తులు మొదలుపెట్టింది. అది కూడా స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో రెండు దేశాల మధ్య చర్చలు మొదలుకానున్న వేళ కావడం గమనార్హం. ఈ సమావేశంలో జాతీయ భద్రత, టిక్‌టాక్ సోషల్ మీడియా యాజమాన్య హక్కుల వంటివి చర్చకు రానున్నాయి. అమెరికా సెమీకండెక్టర్లను లక్ష్యంగా చేసుకొని చైనా ఈ దర్యాప్తులు చేపట్టింది. కొన్ని ఐసీ చిప్స్‌లో అమెరికాపై యాంటీ డంపింగ్ ఇన్వెస్టిగేషన్‌ను మొదలుపెట్టింది. వీటిని అమెరికాలోని టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఆన్ చిప్స్ సంస్థలు తయారు చేస్తుంటాయి. చైనా లో తయారైన సెమీకండెక్టర్లపై వివక్ష చూపుతోందంటూ మరో దర్యాప్తును చేపట్టింది. ఆదివారం మాడ్రిడ్‌లో చైనా వైస్‌ప్రీమియర్ లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ భేటీ కానున్నారు. అమెరికా ఎగుమతి నియంత్రణలు, టారిఫ్‌లు వంటి వాటిని ఈ సందర్భంగా చైనా బలంగా ప్రస్తావించే అవకాశం ఉంది. శుక్రవారం అమెరికా ప్రభుత్వం 23 సంస్థలను ఆంక్షల పరిధిలోని జాబితాలో చేర్చడంతో చైనా ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకొంది. వీటిల్లో చైనా చిప్స్ తయారీ సంస్థ ఎస్‌ఎమ్‌ఐసీ కూడా ఉంది.




మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు తన గురిని చైనాపై పెట్టారు. నాటో దేశాలన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యన్ పెట్రోలియం కొంటున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా సంకేతం పంపారు. భారీస్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో 100 శాతం కన్నా ఎంతో తక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## నా మేధస్సు.. విలువ నెలకు రూ.200 కోట్లు..



**ఇంటర్నెట్‌డెస్క్:** 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ సురక్షితం కాదంటూ ఇటీవల పెద్దఎత్తున చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. దీని ద్వారా తాను వ్యక్తిగతంగా లబ్ధిపొందానంటూ వస్తోన్న విమర్శలపై కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ఈ సందర్భంగా తన మేధస్సు.. విలువ నెలకు రూ.200 కోట్లని, డబ్బుకు ఎలాంటి లోటు లేదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం నాగ్‌పూర్‌లో అగ్రికోస్ వెల్ఫేర్ సొసైట్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆలోచనలు రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తప్ప.. జేబులు నింపుకొనేందుకు కాదన్నారు. 'నేను డబ్బు కోసం ఇలా చేస్తున్నానని మీరు అనుకుంటున్నారా?.. నిజాయతీతో ఎలా సంపాదించాలో నాకు తెలుసు. నాకూ ఓ కుటుంబం, ఇల్లు ఉంది. నేను సాధువును కాదు.. రాజకీయ నాయకుడిని. రైతుల శ్రేయస్సు కోసం మా ప్రయత్నాలు కొనసాగుతాయి' అని పేర్కొన్నారు. ఇ20 ఇంధనం పాత వాహనాల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందా..? డ్రైవింగ్‌ను దెబ్బతీస్తుందా..? అంటూ గతంలో పలు పోస్టులు నెట్టింట్లో చక్కర్లు కొట్టాయి వాటిపై ఇప్పటికే కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఆ భయాలన్నీ నిరాధారమైనవని పేర్కొంది. ఈ క్రమంలోనే ఇ20 పెట్రోల్ వాడకాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది అక్షయ్ మల్హోత్రా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, న్యాయస్థానం దీన్ని కొట్టేసింది. ముడి చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని, వాహన ఉద్గారాలను తగ్గించడం ఇంధన భద్రత, పర్యావరణ సంరక్షణ వంటి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుందని పేర్కొంది.

## అస్సాంలో భూకంపం.. 5.8 తీవ్రతతో ప్రకంపనలు



**ఇంటర్నెట్ డెస్క్:** అస్సాంలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతగా నమోదైంది. ఉదల్‌గిరి జిల్లాలోని ధెకియజులి ప్రాంతానికి 16 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. 5.కి.మీ లోతులో ఇది సంభవించిందని పేర్కొంది. భూకంప తీవ్రతకు పలు ఇళ్లు స్వల్పంగా ఊగినట్టు సమాచారం. అయితే, ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అస్సాం అధికారులు వెల్లడించారు. మేఘాలయ, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, మయన్మార్, చైనాలోనూ భూ ప్రకంపనలు వచ్చినట్లు తెలిసింది. అస్సాంలోని ఇదే ప్రాంతంలో (సోనిత్‌పుర్‌లో) వారం క్రితం 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ప్రధాని మోదీ ప్రస్తుతం అస్సాం పర్యటనలోనే ఉన్న విషయం తెలిసిందే. అస్సాం మాజీ సీఎం, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ 'ఎక్స్'లో స్పందించారు. రాష్ట్రంలో భారీ భూకంపం సంభవించిందని.. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నానని, ఇదే సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. భూకంప తీవ్రత అధికంగా ఉందని పేర్కొంటూ సోషల్ మీడియాలో స్థానికులు పోస్టులు పెడుతున్నారు. కాంగ్రెస్ నేత భూపెన్ కుమార్ బోరా కూడా తన నివాసంలో ఓ పూలకుండీ కదిలిపోతున్న వీడియోను పోస్టు చేశారు. దీని తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు.

## అర్ధ కుంభమేళా-2027.. పుణ్య స్నానాల తేదీలివే..



**హరిద్వార్ :** అఖిల భారత అఖాడా పరిషత్ హరిద్వార్ అర్ధ కుంభమేళా– 2027కు ప్రతిపాదిత తేదీలను ఆమోదించడంతో ఈ ఉత్సవానికి కౌంట్‌డౌన్ అధికారికంగా ప్రారంభమైంది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం త్వరలో అర్ధ కుంభ క్యాలెండర్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నప్పటికీ, వివిధ అఖాడాలకు చెందిన సాధువులు ఈ ఉత్సవం కోసం తరచూ సమావేశమవుతున్నారు. హరిద్వార్‌లో జరిగే అర్ధ కుంభమేళా– 2027కు సంబంధించిన మూడు ప్రధాన పుణ్య స్నానాల షెడ్యూల్ ను అఖాడా పరిషత్ ఖరారు చేసింది. 2027 మార్చి 6, మార్చి 8, ఏప్రిల్ 14 తేదీలలో ఈ షాహీ స్నానాలు జరగనున్నాయని తెలిపింది. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అర్ధ్ కుంభమేళా ప్రధానంగా హరిద్వార్, ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లలో జరుగుతుంటుంది.

## ర్యాలీలతో లండన్ ఉద్రిక్తం.. ఆందోళనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు



లండన్ నగరం శనివారం ఉద్రిక్తతలకు వేదికగా మారింది. వేలమంది నగర వీధుల్లోకి వచ్చి తమ నిరసనలను తెలియజేశారు. ఒకవైపు వలసదారులపై వ్యతిరేకతను వ్యక్తంచేస్తూ ఆందోళనలు జరుగగా.. మరోవైపు జాత్యహంకారాన్ని ఖండిస్తూ 'స్టాండప్ టు రేసిజమ్' అనే నినాదంతో మరో ర్యాలీ జరిగింది. ఈ రెండు ర్యాలీల నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు భారీఎత్తున మోహరించారు. అయినప్పటికీ ర్యాలీలు హింసాత్మకంగా మారడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. లండన్ వీధుల్లో వలసదారుల వ్యతిరేక ర్యాలీలో వేలమంది పాల్గొన్నారు. వలసలవల్ల తమ దేశంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నిరసనకారులు తమ డిమాండ్లను గట్టిగా వినిపించడానికి నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నగరంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ తీశారు. కానీ ఈ ర్యాలీలో కొంతమంది నిరసనకారులు హద్దులు దాటడంతో హింసాత్మకంగా మారింది. పోలీసులపై వాటర్ బాటిళ్లు, రాళ్లు రువ్వారు. దాంతో పోలీసులు 26 మందిని అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో నగరంలో మరో నిరసన ర్యాలీ కూడా జరిగింది. స్టాండ్ అప్ టు రేసిజమ్ అనే సంస్థ నాయకత్వంలో జాత్యహంకారానికి వ్యతిరేకంగా 5 వేల మంది ర్యాలీలో పాల్గొన్నారు. సమాజంలో సమానత్వం, ఐక్యతను ప్రోత్సహించాలని నిరసనకారులు కోరారు. వివిధ జాతులు, సంస్కృతుల ప్రజలు ఒకే దేశంలో సామరస్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. శాంతియుతంగా తమ నిరసనను తెలియజేశారు. ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని, నినాదాలు చేస్తూ, జాత్యహంకార వివక్షను ఖండిస్తూ ముందుకు నడిచారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లిలోని మేధా స్కూల్ సీజ్

**హైదరాబాద్:** సికింద్రాబాద్‌లోని ఓల్డ్ బోయినపల్లిలో డ్రగ్స్ తయారు చేస్తున్న మేధా హైస్కూల్‌పై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ స్కూల్‌ను సీజ్ చేసింది. మేధా స్కూల్ అనుమతులు సైతం రద్దు చేసింది విద్యా శాఖ. ఇక ఆ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులను ఇతర స్కూళ్లలో చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

**అసలు ఏం జరిగిందంటే..!**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలనే మ త్తుమందు తయారీ ఫ్యాక్టరీగా మార్చేశారు. ఉదయం పాఠశాల తరగతులు నిర్వహిస్తూనే గుట్టుచప్పుడు కాకుండా రాత్రివేళల్లో ఆల్ప్రాజోలం అనే మత్తుపదార్థాన్ని తయారు చేస్తున్నారు. స్వయంగా పాఠశాల కరస్పాండెంటే ఈ దందాకు తెరతీయడం గమనార్హం. సికింద్రాబాద్‌లోని ఓల్డ్ బోయినపల్లిలో మేధా హైస్కూల్ కరస్పాండెంట్ మల్లేల జయప్రకాశ్‌గౌడ్ పాఠశాలలోనే ఆల్ప్రాజోలం తయారు చేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) బృందం నిఘా పెట్టింది. శనివారం మధ్యాహ్నం జయప్రకాశ్‌గౌడ్ ఆల్ప్రాజోలంను కస్టమర్లకు విక్రయించేందుకు తీసుకెళ్తుండగా అప్పటికే మాటువేసి ఉన్న ఈగల్ బృందం అతడిని అదుపులోకి తీసుకుంది. అతడి వద్ద నుంచి 3.5 కిలోల ఆల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. పాఠశాలలో తనిఖీ చేయగా.. రెండు గదుల్లో ఆల్ప్రాజోలం తయారీ పరికరాలు గుర్తించారు.

ఈ సోదాల్లో తయారీలో ఉన్న 4.3 కిలోల ఆల్ప్రాజోలం, రూ.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. జయప్రకాశ్‌గౌడ్‌కు సహకరిస్తున్న ఓల్డ్ బోయినపల్లి గంగపుత్ర కాలనీకి చెందిన గౌటె మురళీసాయి, బోయినపల్లి హస్మత్‌పేటకు చెందిన పెంటమోల్ ఉదయ్ సాయిని అరెస్టు చేశారు. పట్టుబడిన ఆల్ప్రాజోలం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. 50 లక్షల వరకు ఉంటుందని తెలిసింది.

ఓల్డ్ బోయినపల్లిలో..

బీటెక్ డిస్‌కంటిన్యూ చేసిన జయప్రకాశ్‌గౌడ్ హైదరాబాద్ ఓల్డ్ బోయినపల్లిలో ఒక భవనాన్ని అద్దెకు తీసుకుని తొమ్మిదేళ్లుగా మేధ హైస్కూల్ నడుపుతున్నాడు. పాఠశాల




కరస్పాండెంట్‌గా పనిచేస్తూనే మత్తుపదార్థాల తయారీ దందాకు తెరతీశాడు. వనపర్తి ప్రాంతానికి చెందిన జయప్రకాశ్... మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో కల్లు దుకాణాలకు ఆల్ప్రాజోలం సరఫరా చేయడం ప్రారంభించాడు. ఆల్ప్రాజోలం తయారీ ఫార్ములాను ఒకరి నుంచి నేర్చుకున్న తర్వాత తానే స్వయంగా తయారీ ప్రారంభించాడు. ఇందుకు తాను నడుపుతున్న పాఠశాల అయితే ఎవరికీ అనుమానం రాదన్న ఉద్దేశంతో ఇక్కడే రెండు పెద్ద గదుల్లో ఆల్ప్రాజోలం తయారీ మొదలుపెట్టాడు. అవసరమైన కెమికల్స్. ఇతర పదార్థాలను రాత్రి సమయాల్లో తెచ్చేవాడు. ఉదయం పాఠశాల నడిచే సమయంలో ఆ రెండు గదులకు తాళం వేసి ఉంచేవాడు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా వెళ్లిన తర్వాత ఆల్ప్రాజోలం తయారీ మొదలుపెట్టేవాడు. ఈ విషయం పాఠశాల సిబ్బందికి, ఇతరులకు తెలియకుండా పాఠశాలతో సంబంధం లేని మురళీసాయి, ఉదయ్ సాయిలను తనతోపాటు చేర్చుకున్నాడు. గత ఆరు నెలలుగా ఇక్కడ ఆల్ప్రాజోలం తయారు చేస్తున్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా..? ఈ ఆల్ప్రాజోలంను ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయిస్తున్నారా? అన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## ధరణిలో మాయమైన కోట్లాది ఎకరాలు....

# నాలుగు జిల్లాల్లో కనిపించని లెక్కలు

**హైదరాబాద్ :** కాళేశ్వరం పెద్ద స్కామని.. అందులో వేలకోట్ల అక్రమాలు జరిగాయని రేవంత్ నుంచి మొదలు పెడితే ఉత్తంకుమార్ రెడ్డి వరకు ఆరోపిస్తుంటారు. దాని తర్వాత గొర్రెలు.. ఫార్ములా ఈ రేస్ కుంభకోణాలు ఉంటాయని అంటుంటారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజలు అసలు విషయాన్ని మర్చిపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ధరణి గురించి గులాబీ నేతలు గొప్పగా చెప్పుకున్నారు. తెలంగాణ భూ రికార్డులు మొత్తం డిజిటలైజ్ చేసామని.. వాటిని సరికొత్తగా మార్చామని వివరించారు. కానీ ఆ ధరణి పెద్ద మోసమని.. అందులోనే పెద్ద వ్యవహారం ఉందని అప్పట్లోనే ఆరోపణలు వినిపించాయి. ఇప్పటికీ కూడా ధరణి పాపాలు తెలంగాణ రైతుల ఉసురు తీసుకుంటూనే ఉన్నాయి. తాజాగా దీనికి సంబంధించి ఒక కీలక విషయం బయటకు వచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో ధరణి రాక ముందుకు పట్టా భూములు 1.30 కోట్ల ఎకరాల వరకు ఉండేవి. ధరణి వచ్చిన తర్వాత ఏకంగా 25 లక్షల ఎకరాలకు పట్టా భూములు పెరిగాయి. ఫలితంగా 1.55 కోట్ల ఎకరాలకు పట్టా భూములు పెరిగిపోయాయి. ఇదే సమయంలో ప్రభుత్వ, అటవీ, దేవాదాయ, వివాదాస్పద, వక్ఫ్ భూములు మాయమయ్యాయి. ధరణిలో భూములు మాయమైన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్ గిరి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలలో అత్యధికంగా భూములు మాయమైనట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతాలలో భూముల ధరలు అధికంగా ఉండడంతోనే మాయమైనట్టు తెలుస్తోంది. కొన్ని జిల్లాలలో కలెక్టర్లు నోటిఫై చేయడానికి నిరాకరించిన భూములను కూడా టీజీటీఎస్ ద్వారా తమకు అనుకూలంగా మార్చుకున్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ను ఓ ప్రైవేట్ సంస్థ నిర్వహించింది. గత సర్కార్ పెద్దలు, చీఫ్ సెక్రటరీ నుంచి




వచ్చిన ఆదేశాల మేరకే భూములలో మార్పులు చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల నిర్వహణకు సంబంధించి చేసిన ఫోరెన్సిక్ ఆడిట్ కంటే ముందే టెర్రా సిస్ అనే సంస్థ ఈ వ్యవహారాన్ని అధికారులకు చెప్పింది. మార్చిన భూములకు సంబంధించిన వివరాలను ఇప్పటికే ప్రభుత్వానికి అందించింది. కాళేశ్వరం కేసును ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ చేతిలో పెట్టింది రేవంత్ ప్రభుత్వం. ఇంకా కొన్ని కేసులను కూడా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఇవ్వడానికి రెడీగా ఉంది. అసలు గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కుంభకోణాల కంటే అతి పెద్ద మాయాజాలం ధరణి. ఇన్ని వివరాలు తెలిసాయి కాబట్టి రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా గులాబీ నేతలను బయటికి లాగుతుందా.. కటకటాల వెనక్కి పంపుతుందా.. అర్హులైన వారికి న్యాయం చేస్తుందా.. ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.

# పార్టీ ఫిరాయింపులు.. దానం విషయంలో కీలక ట్విస్ట్!

**హైదరాబాద్:** తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల విషయంలో ట్విస్టుల మీద ట్విస్టులు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్.. పలువురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దీంతో, వారంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పారు. మరోవైపు.. ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మాత్రం బీఆర్ఎస్ నుంచి గెలిచినా కాంగ్రెస్‌లోనే ఉన్నట్టు తెలిపారు. హిమాయత్ నగర్ డివిజన్‌లో శనివారం పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ తాజాగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ నుంచి ఇంకా నోటీసులు రాలేదు. స్పీకర్ నుంచి నోటీసులు వచ్చిన ఎమ్మెల్యేలు దానికి తగ్గట్టు సమాధానం ఇస్తున్నారు. నాకు నోటీసులు వచ్చాక లీగల్ ఒపీనియన్ తీసుకొని సమాధానం ఇస్తాను. ప్రస్తుతానికి తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో దానం నాగేందర్ పేరు ప్రముఖంగా ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ గుర్తు మీద లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేయడంతో దానంపై వేటు పడటం ఖాయమన్న టాక్ బలంగా వినిపిస్తోంది. ఇప్పటికీ ఆయన స్పీకర్ నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడానికి ఇదే ప్రధాన కారణమన్న చర్చ జరుగుతోంది. దీంతో దానం నాగేందర్ అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ ఆ స్థానానికి రాజీనామా చేస్తానని పట్టుపడుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఖైరతాబాద్ సెగ్మెంట్‌కు రాజీనామా చేసి.. ఇప్పటికే ఖాళీ అయిన జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేస్తానని కోరుతున్నారనే చర్చ నడుస్తోంది. అయితే జూబ్లీహిల్స్ బరిలో ఎవరిని నిలిపితే బాగుంటుందని.. అభ్యర్థి ఎంపిక కోసం హైకమాండ్ సర్వేల మీద సర్వేలు



చేయిస్తురని సమాచారం. ఇక, ఏ సర్వేలో కూడా టికెట్ రేసులో ఉన్న నేతలు బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చే పరిస్థితి కూడా లేదని రిపోర్ట్ వచ్చిందని తెలుస్తోంది.

## నేటి నుంచి తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు బంద్

-మొదటిపేజీ తరువాయి

ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, నర్సింగ్ సహా అన్ని కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చింది. టెన్త్ తర్వాత ఉన్న అన్ని కళాశాలల విద్యార్థుల తరగతులకు రావొద్దని పేర్కొంది. అదే సమయంలో రేపటి నుంచి జరగాల్సిన పరీక్షలను సైతం నిలిపివేస్తున్నట్లు తెలిపింది. దీనిలో భాగంగా పరీక్షలను వాయిదా వేయాలని వర్సిటీలను కోరినట్లు తెలిపింది. విద్యార్థులు రేపటి నుంచి కళాశాలకు రావొద్దని, వాటికి తాళాలు వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఫీజు రీయయింబర్స్‌మెంట్ బకాయిల నిలిపివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అసోసియేషన్.. 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయనుంది. 20 రోజుల క్రితమే కాలేజీల బంద్‌పై సీఎస్‌కు నోటీస్ ఇచ్చామని, కనీసం 21లోగా రూ. 1800 కోట్ల బకాయిలు చెల్లించాలని పేర్కొంది. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, అక్టోబర్ 31వ తేదీ నాటికి రెండో విడత బకాయిలు చెల్లించాలని ప్రధానంగా డిమాండ్ చేసింది. ఇక డిసెంబర్ 31వ తేదీ నాటికి మొత్తం బకాయిలు చెల్లించాల్సిందేనని తమ డిమాండ్‌లో పేర్కొంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రతీ ఏడాది మార్చి 30లోగా చెల్లించేలా జీవో ఇవ్వాలని అసోసియేషన్ పేర్కొంది.

## హైకమాండ్‌దే నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి


అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉంది. మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటా. జూబ్లీహిల్స్ లో పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి' అని పేర్కొన్నారు. కాగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తాను పోటీలో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అంటున్నారు. తాను సికింద్రాబాద్ ఎంపీగా రెండు సార్లు గెలిచానని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. ఎంపీ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశానన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా తన మనసులోని మాటను వెల్లడించారు అంజన్ కుమార్ యాదవ్. 'నా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి. అందులో భాగంగా నాకు టికెట్ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలిఉమ్మడి ఏపీ నుండి యాదవ సామాజికవర్గంకి మంత్రి పదవి కేటాయించారు. నాకన్న సీనియర్లు ఎవరు లేరు....నాకు అన్ని అర్హతలు ఉన్నాయి. హైదరాబాద్ నుండి ప్రాతినిథ్యం లేదు కాబట్టి నాకు అవకాశం ఇచ్చి మంత్రి ఇవ్వాలి. కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నేను ఉన్న ఇప్పుడు నాకు అవకాశం ఇవ్వాలి. జూబ్లీహిల్స్‌లో సర్వే చేస్తే అంజన్ కుమార్ యాదవ్ పేరు వస్తుంది' అని పేర్కొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమా..? సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే సబిత ఫైర్



**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కేటాయిస్తారా లేదా అని నిలదీశారు. ఒక వైపు డబ్బులు లేవంటూనే ఉస్మానియా విశ్వ విద్యాలయానికి వెళ్లి ఎన్ని నిధులు కావాలో చెప్పండి అన్న సీఎం గారు.. ఆ నిధులతో పాటు ఇప్పటి వరకు బకాయిపడ్డ రూ. 10 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయండి అని ఆమె డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుండి వృత్తి విద్య కళాశాలలు, 16 నుండి డిగ్రీ, పీజీ కళాశాలలు బంద్ చేస్తామంటున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇంటర్ కళాశాలల పరిస్థితి కూడా అంతే.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాక ప్రయివేట్ కళాశాలలు ఉద్యోగులకు జీతాలు చెల్లించలేక, అద్దె ఇతర ఖర్చులకు నిధులు లేక మూత పడే స్థాయికి వచ్చాయి. హాజరు శాతం,ఉత్తీర్ణత అంటూ కొర్రిలు పెడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చింది. దాదాపు 20 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి గారు ఏం చేస్తున్నట్లు? చాలా కళాశాలల్లో ఫీజు బకాయిలు ఉన్నందున యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదు.. కొంత మంది డబ్బులు కట్టి తీసుకుంటున్నారు అని సబిత తెలిపారు. రాష్టానికి ఒక్క రూపాయి ఆదాయం రాని కరోనా సమయంలోనూ విద్యార్థులకు సంభంధించిన నిధులు ఆపలేదు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారు.. సరైన తిండి, వసతులు లేక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పెద్ద ఎత్తున కళాశాలలు మూతపడుతున్నాయి. వేల కోట్ల కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తూనే ఉపాధ్యాయుల, ఉద్యోగుల టిఏ, డిఏలకు డబ్బులు లేవంటూన్నారు. ఇదెక్కడి న్యాయం సీఎం గారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల విదేశీ విద్యను సాకరం చేసే ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు వెంటనే విడుదల చేయండి. ఇప్పటికైనా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి ముఖ్యమంత్రి గారు అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు.

## సింగరేణిని రక్షించింది కేసీఆరే : మిర్యాల రాజిరెడ్డి



హైదరాబాద్ : సింగరేణిని రక్షించింది కేసీఆరే అని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి నిర్వీర్యం కావడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కారణమని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి మిర్యాల రాజిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 2050 వరకు థర్మల్ పవర్ వుండవద్దని కుట్ర పన్నారు. బొగ్గు బ్లాకులను ప్రయివేటీకరణ చేస్తున్నారు. కేసీఆర్ ను ఒప్పించి కొప్పుల ఈశ్వర్ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. సింగరేణి కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇప్పించింది కేసీఆర్ ప్రభుత్వం. సింగరేణిలో 40వేలమంది కార్మికులు ఉండటానికి కారణం కేసీఆర్. కేసీఆర్ సీఎం కాకపోతే సింగరేణిలో 25వేల మంది ఉద్యోగులు ఉండేవారు కాదు అని రాజి రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కార్మికసంఘాలకు గౌరవాధ్యక్షులుగా పనిచేసినవారు రాజీనామా చేశారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం మీటింగ్ పెట్టుకుని కొప్పుల ఈశ్వర్‌ను ఎన్నుకున్నాం. కార్మిక చట్టాలకు అనుగుణంగా కొప్పుల ఈశ్వర్‌ను గౌరవాధ్యక్షుడిగా ఎన్నుకున్నాం. అంతకుముందు అనేకమంది తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి గౌరవాధ్యక్షులుగా పని చేశారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా ప్రకటించకపోతే కార్యాచరణ ప్రకటిస్తాము అని రాజిరెడ్డి హెచ్చరించారు.

# సంపాదకీయం

## డాలర్‌కు ప్రత్యామ్నాయం సాధ్యమా!

డీడాలరైజేషన్ అంటే ప్రపంచ దేశాలు అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థికం, కరెన్సీ నిల్వలలో అమెరికా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బదులుగా ప్రత్యామ్నాయ కరెన్సీలను ఉపయోగించాలని లక్ష్యంగా పెట్టుకునే ప్రక్రియ. ఇది దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక కార్యకలాపాలకు వర్తిస్తుంది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో అనేక దేశాలు వివిధ కారణాల వల్ల డీడాలరైజేషన్‌ను అనుసరిస్తున్నాయి. వాస్తవానికి, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత బ్రెట్టన్ వుడ్స్ ఒప్పందం ద్వారా చారిత్రక, ఆర్థిక నిర్మాణాత్మక అంశాల కారణంగా అంతర్జాతీయ వాణిజ్యానికి వినిమయ మాధ్యమంగా డాలర్‌ను నిర్ణయించారు. అమెరికాఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్దది, అత్యంత స్థిరమైనది. దాని ఆర్థిక మార్కెట్లు ముఖ్యంగా ట్రెజరీ బాండ్లు సులభంగా కరెన్సీలోకి మార్చుకోవచ్చు. అందుకే ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులచే విశ్వసించబడతాయి. చమురుతో సహా చాలా అంతర్జాతీయ వస్తువులు డాలర్లలో ధర నిర్ణయించబడి, వాణిజ్యంలో దాని వినియోగాన్ని బలోపేతం చేస్తున్నాయి. దీనికి తోడు, అమెరికా సంస్థలపై బలమైన నమ్మకం, చట్టపరమైన రక్షణలు, ప్రధానంగా డాలర్లలో పనిచేసే ాౠ×ఖీ(ాశీఎఱవ్ఎ టశీతీ ఔశీతీశ్రీఎఱఎవ ×త్వతీఎఱఅని ఖీఱఅఎఱశ్రీ ఎవశ్రీవఓశీఎ ఎబఅఱఎఙఱశీఅం%) వంటి వ్యవస్థల ప్రపంచ వినియోగం నుండి డాలర్ ప్రయోజనం పొందుతున్నది. ఇటీవల, అమెరికా ఆర్థిక ఆధిపత్యం అనేక దేశాల ఆర్థిక సార్వభౌమాధికారం, భౌగోళిక, రాజకీయలపై పెరుగుతున్న కారణంగా డీడాలరైజేషన్‌ను అనుసరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలకు డాలర్ ఆధారిత వ్యవస్థ ఒక ప్రధాన చోదకశక్తి. అందుకే రష్యా, చైనా, ఇరాన్ వంటి దేశాలు ఆర్థిక పరిమితులను నివారించడానికి డాలర్ ప్రత్యామ్నాయాలను వెతకడానికి ప్రేరేపించింది. 2025లో, అమెరికా తన సుంకాల విధానాన్ని గణనీయంగా విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ వాణిజ్య భాగస్వాములను లక్ష్యంగా చేసుకుంది. అందులో భారతదేశం, బ్రెజిల్ ఇప్పుడు 50% సుంకాలను ఎదుర్కొంటున్నాయి. ఈ రెండింటికి మించి, కొత్త సుంకాలను పొందుతున్న ఇతర దేశాలలో సిరియా (41%), లావోస్ (40%), మయన్మార్ (40%), తరువాత స్విట్జర్లాండ్ (39%), ఇరాక్ (35%), సెర్బియా (35%) ఉన్నాయి. బంగ్లాదేశ్, కంబోడియా, శ్రీలంక, తైవాన్, వియత్నాం వంటి ఆసియాలోని అనేక దేశాలు 19- 20% మధ్య సుంకాలను ఎదుర్కొంటున్నాయి. దక్షిణాఫ్రికా, లిబియా, బోస్నియా%�d% హెర్జెగోవినా దేశాలు 30%- 35% వరకు సుంకాలకు లోబడి ఉన్నాయి. ఇది అమెరికా వాణిజ్య చర్యల విస్తృత భౌగోళిక, ఆర్థిక పరిధిని ప్రతిబింబిస్తున్నది. డీడాలరైజేషన్‌కు ఇతర కారణాలు ఏమిటంటే, అనేక దేశాలు అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని, ద్రవ్యోల్బణం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు పెంపుదల లేదా కరెన్సీ షాక్‌ల వంటి డాలర్ సంబంధిత అస్థిరతల నుండి తమను తాము రక్షించుకోవాలని ఆలోచిస్తున్నాయి. గ్లోబల్ ఫైనాన్స్‌లో బహుళ ప్రామాణిక కరెన్సీకి కూడా ఒత్తిడి పెరుగుతున్నది. ఇక్కడ బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు స్థానిక కరెన్సీల వినియోగాన్ని లేదా చైనా క్రాస్-బోర్డర్ ఇంటర్‌బ్యాంక్ చెల్లింపు వ్యవస్థ వంటి ప్రత్యామ్నాయ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నాయి. డాలర్ నుండి వైవిధ్యభరితంగా మారడం ద్వారా, ఈ దేశాలు వాణిజ్యం, ద్రవ్యవిధానం, అంతర్జాతీయ చెల్లింపులపై ఎక్కువ నియంత్రణను పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. దీనిలో భాగంగా, అనేక దేశాలు అమెరికా డాలర్‌కు బదులుగా వారి స్వంత కరెన్సీలను ఉపయోగించి వాణిజ్యాన్ని ఎక్కువగా నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా సన్నిహిత రాజకీయ, ఆర్థిక సంబంధాలు ఉన్న దేశాలలో లేదా అమెరికా ఆంక్షలను దాటవేయడానికి ప్రయత్నిస్తున్న దేశాలలో ఈ ధోరణి పెరుగుతోంది. చైనా, రష్యా డాలర్ ఆధారిత లావాదేవీలను పక్కదారి పట్టించడానికి వారి స్వంత కరెన్సీలలో (చైనీస్ యువాన్, రష్యన్ రూబుల్) వాణిజ్యాన్ని గణనీయంగా విస్తరించాయి. భారతదేశం, రష్యాలు చమురు దిగుమతులు సహా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రూపాయలు -, రూబుల్‌లలో పరిష్కరించుకుంటున్నారు. టర్కీ, రష్యా, ఇరాన్ కూడా డాలర్ ఆంక్షలను నివారించడానికి స్థానిక కరెన్సీ వాణిజ్య ఒప్పందాలలో పాల్గొంటున్నాయి. ఇతర ద్వైపాక్షిక స్థానిక కరెన్సీ వాణిజ్య ఒప్పందాలు బ్రెజిల్, చైనా, అర్జెంటీనా కొన్ని వాణిజ్య ఒప్పందాలను బ్రెజిలియన్ రియల్ లేదా యువాన్‌లో పరిష్కరించుకుంటున్నాయి. దక్షిణాఫ్రికా, నైజీరియా వంటి కొన్ని ఆఫ్రికన్ దేశాలు ప్రాంతీయ బ్లాక్‌లలో స్థానిక కరెన్సీ వాణిజ్య ఏర్పాట్లను అన్వేషిస్తున్నాయి. సౌదీ అరేబియా, చైనా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి యువాన్ ఆధారిత చమురు వాణిజ్యం గురించి చర్చలు జరుపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని వాణిజ్య కూటములు (ట్రేడ్ బ్లాక్‌లు) ప్రత్యామ్నాయ కరెన్సీల గురించి ఆలోచిస్తున్నాయి. బ్రిక్స్ ట్రేడ్ బ్లాక్ (బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా, విస్తరిస్తున్న సభ్యులు) డాలర్‌ను దాటవేయడానికి ఇంట్రా-బ్లాక్ వాణిజ్యంకోసం ఒక సాధారణ లేదా పూల్ కరెన్సీ గురించి చురుకుగా చర్చిస్తోంది. యూరోపియన్ యూనియన్ (ఇయు) యూరో కరెన్సీ డాలర్‌కు సహజ ప్రత్యామ్నాయం. ఇది ఇప్పటికే ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక రంగంలో విస్తృతంగా ఉపయోగించబడుతోంది. డాలర్ ఆధారిత ఆంక్షలకు గురికావడాన్ని తగ్గించడానికి ప్రపంచ ఇంధన మార్కెట్లు, ఆర్థిక లావాదేవీలలో యూరో పాత్రను విస్తరించడానికి యూరోపియన్ యూనియన్ ఒత్తిడి చేస్తోంది. ఆగ్నేయాసియా దేశాల సంఘం దేశాలు ప్రాంతీయ వాణిజ్యాన్ని పెంచడానికి, కరెన్సీ ప్రమాదాన్ని తగ్గించడానికి స్థానిక కరెన్సీ పరిష్కార విధానాలను ప్రోత్సహిస్తున్నాయి. ాూజాూచీ వాణిజ్యంలో చైనీస్ యువాన్, ఇతర ప్రాంతీయ కరెన్సీల వినియోగాన్ని పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ఆఫ్రికన్ దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడానికి, విదేశీ కరెన్సీలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి స్థానిక ఆఫ్రికన్ కరెన్సీలలో వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి మార్గాలను అన్వేషిస్తోంది. లాటిన్ అమెరికన్ బ్లాక్స్ మెర్కోసూర్ (ఉదా.బ్రెజిల్, అర్జెంటీనా) ద్వైపాక్షిక వాణిజ్యంకోసం బ్రెజిలియన్ రియల్, అర్జెంటీనా పెసో, చైనీస్ యువాన్‌లను ఎక్కువగా ఉపయోగిస్తున్నా యి. (బొలివేరియన్ అలయన్స్) దేశాలు డాలర్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు సమీప భవిష్యత్తులో ఒక సాధారణ కరెన్సీని ప్రవేశపెడితే, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్), గోల్డ్‌న్ సాచ్స్ వంటి ప్రముఖ ఆర్థిక సంస్థలు ప్రపంచ విదేశీ మారక నిల్వలలో అమెరికా డాలర్ వాటా వచ్చే దశాబ్దంలో 10- 20% తగ్గవచ్చని అంచనా వేస్తున్నాయి. అంటే దాదాపు 58% నుండి 38- 48% మధ్యకు తగ్గే అవకాశం ఉంది. అయినప్పటికీ డాలర్ దాని ద్రవ్యత, సంస్థాగత విశ్వాసం, ప్రపంచ ఆర్థికంలో పాత్ర కారణంగా ప్రపంచ ఆధిపత్య కరెన్సీగా ఉంటుందని భావిస్తున్నారు. డాలర్ పతనం కాకుండా క్రమంగా క్షయం మాత్రమే ఉంటుంది. ఇది డాలర్‌ను పూర్తిగా భర్తీ చేయడం కంటే బహుళ ప్రామాణిక కరెన్సీ వ్యవస్థ వైపు అడుగులు వేయడాన్ని తెలియజేస్తున్నది. 2024- 25 ఆర్థిక సంవత్సరం నాటికి, భారతదేశం - అమెరికా బలమైన ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాన్ని కొనసాగించాయి. మొత్తం వాణిజ్యం విలువ 131.84 బిలియన్ డాలర్లు. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 86.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది గత సంవత్సరం కంటే 11.6% పెరుగుదలను సూచిస్తున్నది. అయితే అమెరికా నుండి దిగుమతులు 7.44% పెరిగి 45.33 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. దీని ఫలితంగా భారతదేశానికి 41.18 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులు లభించింది. ఇది ఆర్థిక సంబంధాల బలాన్ని నొక్కి చెబుతున్నది. భవిష్యత్తులో, వివిధ రంగాలలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో రెండు దేశాలు 2030 నాటికి తమ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. అయితే, ఆగస్టు 2025 లో భారత ఎగుమతులపై అమెరికా 50% సుంకం విధించడం వంటి ఇటీవలి పరిణామాలు దీనిని ప్రభావితం చేసే అవకాశం ఉంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా తన స్థానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీల వైపు వ్యూహాత్మక, చురుకైన పాత్ర పోషించాలి. బ్రిక్స్ వ్యవస్థాపక సభ్యురాలిగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ప్రభావవంతమైన ఆర్థిక వ్యవస్థగా, భారతదేశం ద్వైపాక్షిక, బహు పాక్షిక వాణిజ్య ఒప్పందాలలో ముఖ్యంగా తోటి బ్రిక్స్ దేశాలు, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని కీలక భాగస్వాములతో భారత రూపాయిని ఉపయోగించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆర్థిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, కరెన్సీ స్వాప్ ఏర్పాట్లను ప్రోత్సహించడం, వ్యాపారాలను రూపాయలలో ఇన్‌వాయిస్ చేయడానికి ప్రోత్సహించడం ద్వారా, భారతదేశం తన కరెన్సీపై నమ్మకాన్ని పెంచుకోవడంలో సహాయపడుతుంది.

# కిర్క్ హత్యలో కార్ల్ మార్క్స్ ప్రమేయం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మానసపుత్రుడైన చార్లీ కిర్క్ దారుణ హత్యకు గురయ్యాడు. ఉథా వ్యాలీ యూనివర్సిటీలో సెప్టెంబరు 11న నిర్వహించిన 'ద అమెరికన్ కమ్‌బ్యాక్ టూర్' కార్యక్రమంలో ప్రసంగిస్తుండగా కిర్క్‌ను కాలేజీ విద్యార్థి ఒకడు తుపాకీతో కాల్చి చంపేశాడు. కిర్క్ 32 ఏళ్ల యువకుడు. అయితే ఛాందసుడు. కొంతమంది యువకులు పుట్టుకతో వృద్ధులు అనే బాపతు! అమెరికా కళాశాలల్లో అల్లరిమూకలు కాల్పులు జరిపిన వార్తలు తరచూ వింటుంటాం. ఇది అలాంటి హత్య కాదు. అమెరికన్లేగాక ఈ వార్త తెలిసిన వారంతా దీన్ని ఒకానొక హత్యా సంఘటనగా తేలిగ్గా తీసిపడేయడం లేదు. దాన్నొక భిన్న సైద్ధాంతిక శిబిరాల ఘర్షణగా చూస్తున్నారు. వివిధ దేశాలపై, వివిధ సమూహాలపై ట్రంప్ అనుసరిస్తున్న కక్షసాధింపు విధానాల మీద జరుగబోయే ప్రతిచర్యలకు ఇదొక మచ్చుతునక అంటున్నారు. ఇది ఇంతటితో ఆగదని కూడ కొందరు అంటున్నారు. చార్లీ కిర్క్ మీద కాల్పులు జరిపిన విద్యార్థిని పోలీసులు గుర్తించారు, అరెస్టు చేశారు. అతని పేరు టేలర్ రాబిన్‌సన్. 22 ఏళ్ల యువకుడు. హంతకుడ్ని చూసి ఉథా గవర్నర్ స్పెన్సర్ కాక్స్ షాక్‌కు గురయ్యాడు. రాబిన్‌సన్ కుటుంబంతో అతనికి సన్నిహిత సంబంధాలున్నాయి. మంచి కుటుంబంబీ మంచి అబ్బాయిబీ కానీ ఇంతలో ఇలా ఎలా రాడికల్‌గా మారిపోయాడు అంటూ ఆశ్చర్యపోయాడు. అమెరికాలో కూడా కమ్యూనిస్టు తీవ్రవాదుల్ని రాడికల్స్ అంటారు. చార్లీ కిర్క్ క్రైస్తవ మతవాదిబీ అతివాద జాతీయవాది. సులువుగా చెప్పుకోవాలంటే అమెరికాలో పురాతన అమెరికన్లు, సనాతన క్రైస్తవులు మాత్రమే ఉండాలని ప్రగాఢంగా నమ్మేవాడు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ "అమెరికాకు పూర్వ వైభవాన్ని పునరుద్ధరిద్దాం" (%ఝఎవ ాఎవతీఱమ్ఝ +తీమ్ఫ్ ాస్త్రుఱఅ - ూీాఋా%) అనే నినాదాన్ని ఇచ్చాడు. ఉదారవాదాన్ని తిరస్కరించడం, ప్రపంచీకరణను వ్యతిరేకించడం, అమెరికాకు వలసల్ని అడ్డుకోవడం, అన్నింటా అమెరికా ప్రయోజనాలే ముఖ్యం అనడం ఇందులో ముఖ్యమైన అంశాలు. రోనాల్డ్ రీగన్ 1980లలోనే ఇలాంటి నినాదాలు ఇచ్చాడు. అయితే, ట్రంప్ వాటికి మరింత పదునుపెట్టాడు. ట్రంప్ విధానాలను ఛార్లీ గట్టిగా అందిపుచ్చుకున్నాడు. వాటిని దేశమంతటా విస్తృతంగా ప్రచారం చేయడానికి 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' అనే సంస్థను నెలకొల్పాడు. 2020 నవంబరు నెలలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాట్ జో బైడెన్ చేతిలో ట్రంప్ ఓడిపోయాడు. అయినా ప్రెసిడెంట్ ఎలెక్ట్‌కు అధికారాన్ని అప్పచెప్పి గద్దె దిగడానికి ట్రంప్ ఒప్పుకోలేదు. 2021 జనవరి 6న వాషింగ్టన్ డీసీలో తన అనుచరులైన అల్లరిమూకలతో ఒక కపట దాడిని నిర్వహించాడు. ఆ అల్లర్లలో కిర్క్ కీలక పాత్ర పోషించి ట్రంప్‌కు మరింత దగ్గర అయ్యాడు. ట్రంప్ రెండోసారి శ్వేతభవన నివాసి కావడంతో కిర్క్ మరింత రెచ్చిపోయాడు. చార్లీకి ఉదారవాదం అస్సలు పడదు. ఒక్కసారి అందులో పడితే కొట్టుకుపోతాం అనేది అతని ప్రగాఢ నమ్మకం. ఉదారవాదం అంటే ఇతర మతాలను, ఇతర దేవుళ్ళను గౌరవించాలి. మహిళల్ని ఆదరించాలి. అతనికి గర్భస్రావం, విడాకులు కూడా నచ్చవు. ఎల్‌జీబీటీ క్యూ హక్కులు అస్సలు నచ్చవు. ఉదారవాదాలకు మూలం కార్ల్ మార్క్స్ అని అతని అక్కసు. తన ప్రత్యర్థుల్ని 'సాంస్కృతిక మార్క్సిస్టులు' అని తిట్టేవాడు. ఇదో విచిత్ర పదబంధం. మార్క్సిజం ఆర్థిక మూలాలను మాత్రమే పట్టించుకుంటుంది గానీ సాంస్కృతిక అంశాలను పట్టించుకోదని మన దేశంలో నయా అంబేద్కరిస్టులు కొందరు విమర్శిస్తుంటారు. కిర్క్ మార్క్సిజాన్ని ఒక పెద్ద ఉపద్రవంగా పరిగణించేవాడు. ఒకసారి మార్క్సిజం వలలో పడితే ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలన్నింటిలోనూ రాజీపడాల్సి వస్తుందని అతను భావించేవాడు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా బలపడాలంటే ఫాసిజం, నాజీజం వంటి సిద్ధాంతాలను పునరుద్ధరించాల్సిందే అని నమ్మేవాడు. 'సాంస్కృతిక బోల్షివిక్కు' అనే మాటను హిట్లర్ కాలపు జర్మనీలో ఒక తిట్టుగా వాడేవారు. ఇప్పుడు అమెరికాలో ట్రంప్ అనుయాయులు తమ ప్రత్యర్థుల మీద ఇదే మాటను ప్రయోగిస్తున్నారు. ట్రంప్ బలహీనపడుతున్న దశలో చార్లీ కిర్క్ చెలరేగిపోతుండడం చాలా మందికి చికాకు తెప్పించింది. ఆ మేరకు అమెరికా యువతరంలో అతని మీద ఏవగింపు కూడా పెరుగుతూ వచ్చింది. రాబిన్‌సన్ చాలాకాలంగా కిర్క్ కదలికల్ని గమనిస్తున్నట్టు విచారణలో తేలింది. కిర్క్ సనాతన భావాల్ని అతను అసహ్యించుకునేవాడట. అతన్ని 'ఫాసిస్టు' అనేవాడట. ట్రంప్ కన్నా ముందు వీడి ఆట కట్టించాలి అనే భావంతో ఉండేవాడట. కిర్క్ హత్యకు వాడిన తుపాకీతో పాటు కొన్ని బుల్లెట్లను కూడ రాబిన్‌సన్ నుంచి ఫెడరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక బుల్లెట్ కేసింగ్ మీద 'రేయ్ ఫాసిస్ట్! అందుకో' అని రాసి ఉంది. ఇంకో కేసింగ్ మీద 'బెల్లా సియావో' అని రాసి ఉంది. ముస్సోలిని ఫాసిస్టు పాలన రోజుల్లో అతనికి వ్యతిరేకంగా బాధితులు పాడుకున్న ఇటాలియన్ పాట పల్లవి అది. అంటే ఛార్లీ కిర్క్‌ను రాబిన్‌సన్ ఎంతగా అధ్యయనం చేశాడో అతని మీద ఎంతగా కసితో రగిలిపోయాడో అర్థం అవుతోంది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఇటలీలో ఫాసిజాన్నీ, జర్మనీలో నాజీజాన్నీ కార్ల్ మార్క్స్ అభిమానులు అంతం చేశారు. ఇప్పుడు అమెరికా ఫాసిస్టుల మీద కూడా సాంస్కృతిక మార్క్సిస్టులే తిరగబడుతున్నారు మరి.

# భారత్‌లోనే ఆరోగ్య సంరక్షణ బాగుంటుంది..!

భారతదేశంలో నివశిస్తున్న అమెరికన్ మహిళ క్రిస్టెన్ ఫిషర్ ఆరోగ్య సంరక్షణపై నెట్టంట షేర్ చేసిన పోస్ట్ నెటిజన్ల మనసును దోచుకోవడమే కాదు చర్చనీయాంశంగా మారింది. అంతేగాదు అక్కా మీరు చాలా బాగా చెప్పారంటూ ఆము ప్రశంసల వర్షం కురింపించారు నెటిజన్లు. అంతేగాదు అత్యంత నిజాయితీగా మాట్లాడిన తీరు కూడా చాలా బాగుందని మెచ్చుకున్నారు. ఇంతకీ ఆమె పోస్ట్‌లో ఏం రాసిందంటే.. భారతదేశంలో గత కొన్నేళ్లుగా నివశిస్తున్న క్రిస్టెన్ ఫిషర్ భారతదేశం, అమెరికాలోని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల తీరు ఎలా ఉంటుందో సోష్‌ల మీడియా వేదికగా షేర్ చేసుకుంది. ఇరు దేశాల్లోని ఆస్పత్రులు, వైద్యులు, మందులు పరంగా ఆరోగ్య సంరక్షణ ఏ దేశంలో బాగుంటుందో వెల్లడించింది. ఖర్చు, ఔషధాల పరంగా భారతదేశం బెటర్ అని, అదే యూఎస్‌లో ఈ పరంగా రోగిపై అత్యధిక భారం పడుతుందని తెలిపింది. అలాగే అపాయింట్‌మెంట్ దొరకడం కూడా కష్టం అని అన్నారు. భారత్‌లో అపాయింట్‌మెంట్‌తో పనిలేకుండానే క్లినిక్‌కి వెళ్లగలం, పైగా సమయం కూడా ఎక్కువ పట్టదని అంటోంది. అలాగే డాక్టర్లు వైద్యుడిని పర్యవేక్షించే విషయంలో కూడా భారత్ బెటర్ అని, ఎందుకంటే క్షుణ్ణంగా అతడిని విచారించి..చికిత్స అందిస్తుందని, యూఎస్‌లో రోగితో డాక్టర్ స్పెండ్ చేసే టైం చాలా తక్కువ, పైగా అంత సమయం కేటాయించేందుకు ఇష్టపడరనికూడా పేర్కొంది. ఇక ఆస్ప్రతిలో అందించే భోజనం పరంగా అమెరికా బెటర్ అని, కానీ రోగికి ఇచ్చే మెనూ ఆధారంగా వారి పర్యవేక్షకులకు అదే ఆహారం ఉంటుందని, అంత మెరుగ్గా లేదని అన్నారామె. మొత్తంగా చూస్తే ఆరోగ్య సంరక్షణ భారత్‌లోనే బాగుంటుంది, ఇక్కడ వైద్య ఖర్చు తక్కువే, పైగా మందులు కూడా సులభంగా దొరుకుతాయంటూ పోస్ట్‌లో తన అభిప్రాయాన్ని రాసుకొచ్చిందామె. ఈ పోస్ట్ నెట్టింట చర్చకు దారితీయడమే గాక, నిజాయితీగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన తీరుకు నెటిజన్లు ఫిదా అయ్యారు. అదీగాక మా దేశాన్ని అభినందిస్తుందన్నందుకు అక్కా మీపై రోజురోజుకి గౌరవం పెరిగిపోతుందోందటూ పోస్ట్‌లు పెట్టారు నెటిజన్లు. కాగా, ఆమె గతంలో కూడా పలు విషయంలో భారత్‌లోనే పిల్లలు మంచిగా పెరుగుతారని, ఈ నేల నివశించడానికి అనువైనదని, ఎవ్వరినైనా తనలో కలిపేసుకునే ఆకర్షణ ఈ ప్రదేశంలో ఉందంటూ భారత్‌పై పొగడ్తల వర్షం కురిపించింది కూడా.

# వీడియో గేమ్స్ టెక్నాలజీ యువతకు వరమా?



ఒక ఎలక్ట్రానిక్ దృశ్యశ్రవణ ఉపకరణ ఇన్‌పుట్ కంట్రోలర్‌ల ద్వారా వినియోగదారులు ఆడుకునే ఆసక్తికర అత్యాధునిక క్రీడను "వీడియో గేమ్" లేదా "వీడియో గేమింగ్" అని పులుస్తున్నాం. ఒక టీవీ సెట్, కంప్యూటర్ మానిటర్, హ్యాండ్‌హెల్డ్ పరికర డిస్ప్లే, టచ్ స్క్రీన్ ఉపకరణాలు లాంటి వేదికలే క్రీడా మైదానాలుగా డిజిటల్ మానవుడు ఆడుతున్న ఆధునిక ఆటను వీడియో గేమ్‌గా నేటి యువత అబ్బురపడుతూ ఆడుతున్నది. వినోదం, విరామం, కొత్త విషయాలు నేర్చుకోవడం, నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం, సామాజిక అనుభవం, పోటీల కోసం యాక్షన్, అడ్వెంచర్, రోల్-ప్లేయింగ్ గేమ్‌ల వంటి వీడియో గేమ్స్ ఆడడం జరుగుతున్నది. వీడియో గేమ్ ఆడే వ్యక్తిని 'గేమర్' అని అంటాం. 1940ల్లో వీడియో గేమ్ ఆవిష్కరణలకు పునాదులు పడుతూ 1970ల్లో వాణిజ్యపరంగా అందుబాటులో రావడం, 1980లో వీడియో గేమ్స్ సామాన్యులకు సహితం అందుబాటులోకి రావడంతో నేటి పౌర సమాజంతో విడదీయరాని సంబంధాలను సుస్థిరం చేసుకున్నది ఈ మోడ్రన్ డిజిటల్ క్రీడ. చిన్నారుల నుంచి సీనియర్ సిటిజన్ల వరకు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న అసంఖ్యాక వీడియో గేమింగ్ ప్రక్రియలు మారుమూల ప్రాంతాలకు సహితం విస్తరించడం జరిగింది. మైన్‌క్రాఫ్ట్, సూపర్ మారియో బ్రోస్, టెట్రిస్, ఫోర్ట్‌నైట్, ది లెజెండ్ ఆఫ్ జెల్డా లాంటి పలు ప్రఖ్యాత వీడియో గేమ్స్ నేడు మార్కెట్‌ను ముంచేస్తున్నాయి. వీడియో గేమ్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, వీటి ప్రభావాలను వివరించడం, ఆవిష్కర్తలను గుర్తు చేసుకోవడం, వినోదంతో పాటు విశ్రాంతి/విరామాలకు దోహదపడడం, ఇతరులతో ఆన్‌లైన్‌లో కనెక్ట్ కావడం, టీమ్‌వర్క్‌ను పెంపొందించడం, అభిప్రాయాలను వ్యక్తం చేయడం లాంటి అంశాలను సవివరంగా చర్చించడానికి ప్రతి ఏట 12 సెప్టెంబర్ రోజున ప్రపంచ దేశాలు "జాతీయ వీడియో గేమ్స్ దినం" పాటించుట జరుగుతున్నది. మనముని వేళ్లతో అద్భుత ఆనందాల మైదానంలో విహరింపజేస్తున్న వీడియో గేమింగ్ రోజురోజుకు కటింగ్-ఎడ్జ్ టెక్నాలజీతో కొత్తపుంతలు తొక్కుతున్నది. వీడియో గేమింగ్ డిజిటల్ క్రీడలతో పలు ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో నష్టాలను కూడా నమోదు చేస్తున్నాయి. వీడియో గేమింగ్ వల్ల పలు వరాల లాంటి ప్రయోజనాలు కలుగుతున్నప్పటికీ హద్దులు మీరి మునిగితే పలు అనర్థాలు లేదా శాపాలను కూడా మూటకట్టుకోవలసి ఉంటుంది. వీడియో గేమ్స్ వల్ల వేగంగా స్పందించడం, కమ్యూనికేషన్-ఇంటర్‌పర్సనల్ స్కిల్స్ పెరగడం, చిన్న చిన్న విషయాలకు సహితం స్పందించడం, నాయకత్వ లక్షణాలు/జ్ఞాపకశక్తి పెరగడం, శ్రేయస్సుకు దోహదపడడం, సామాజిక బంధాలు బలపడడం, కొత్త భాషలు నేర్చుకోవడం, క్రిటికల్ థింకింగ్/ప్రాబ్లమ్ సాల్వింగ్ నైపుణ్యాలు పెరగడం, ఏకాగ్రత పెరగడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. రోజుకు గంటల కొద్ది వీడియో గేమ్స్ ఆడిన వారిలో శారీరక హాని, సామాజిక ఒంటరితనం, శారీరక అనారోగ్యం, మానసిక సమస్యలు, ప్రవర్తనలో మార్పులు, ఆందోళన-అనవసర ఆవేశం పెరగడం, కంటి జబ్బులు, హద్దుమీరితే దురవాటుగా మారి పిల్లలు-యువత ఉజ్వల భవిష్యత్తుకు అడ్డుపడుతుంది. డిజిటల్-ఏఐ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ వీడియో గేమ్స్‌ను పరిమిత సమయం ఆడితే ఆనందంతో పాటు మానసిక ఉపశమనం కలుగుతాయి. రోజుకు 30 నిమిషాల కన్న ఎక్కువ సమయం ఆడడం మంచిది కాదు. పిల్లలు, యువత వీడియో గేమింగ్ టెక్నాలజీకి వ్యసనపరులు కాకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలి, ఏ గేమ్ ఆడుతున్నారు, ఎంత సేపు ఆడుతున్నారు అనే విషయాలను నిత్యం తెలుసుకుంటూ ఉండాలి. ఆధునిక టెక్నాలజీని మన ఆరోగ్యకర జీవనశైలిని బలపరిచే విధంగా వాడుతూ ఉండాలి. ప్రతి రోజు మైదాన క్రీడలకు లేదా వ్యాయామ క్రీడలకు, పాఠశాల హోమ్‌వర్క్ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వడం కూడా మరిచి పోరాదు. ఏదైనా అతిగా వాడితే అనర్థమే అని తెలుసుకొని అన్ని రకాల ప్రక్రియలకు పరిమితసమయాలను కేటాయించుకుంటూ డిజిటల్-ఏఐ నరుడిగా ముందుకు సాగాలి. టెక్నాలజీని మానసిక-శారీరక ఆరోగ్యానికి అవసరం మేరకు వాడుకుంటూ స్మార్ట్ నరుడిగా రుజువు చేసుకోవాలి.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగిసిన ఉచిత వైద్య సేవలు

**పాత్రికేయులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యత**

**130 మంది పాత్రికేయుల కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి,వెల్దండ,చారకొండ మండలాల పత్రికా విలేకరులకు కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు విజయవంతంగా ముగిసాయి. మూడు మండలాలకు చెందిన దాదాపు 130 మందికి పైగా జర్నలిస్ట్ లు మరియు వారి కుటుంబసభ్యులకు విజయవంతంగా ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయడం జరిగింది ఈ హెల్త్ క్యాంప్ ద్వారా జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, సమాజానికి అద్దం పట్టే వృత్తి చేస్తున్నారు,వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడానికి ఎక్కువ సమయం దొరకడం లేదు,ఈ నేపధ్యంలో జర్నలిస్టులు మరియు వారి కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంప్ లో.సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు,మొదలగు డయాగ్నొస్టిక్ టెస్టులతో వారి రిపోర్ట్ మేరకు పముఖ డాక్టర్లచే సలహాలు, సూచనలతో పాటు ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. పాత్రికేయులు సమాజానికి నిజాన్ని అందించడానికి కష్టపడుతున్నారు, అయితే వారి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం,అందుకే ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభించాం. జర్నలిస్టులకు,వారి కుటుంబాలకు ఉచిత వైద్య పరీక్షలు నిపుణుల సలహాలు,సూచనలు అందించి వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం మా ప్రధాన లక్ష్యం భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని, ఆమనగల్ మరియు కల్వకుర్తి లో నిర్వహించిన హెల్త్ క్యాంప్ లలో మొత్తంగా 240 మందికి పైగా జర్నలిస్ట్ సోదరులకు మా సేవలు అందాయని,మా ఆరోగ్య శిబిరం సేవలు ఉపయోగించుకొని, విజయవంతం చేసిన మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ మిత్రులు మాట్లాడుతూ. మా ఆరోగ్యంపై ఇంత శ్రద్ధ చూపి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించినందుకు సుంకిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు, మేము ప్రజల కోసం ఎప్పుడూ పనిచేస్తాం కానీ మాకు ఇలాంటి సదుపాయాలు అందించడం చాలా గొప్ప విషయమని, మాతో పాటు మా కుటుంబాలను కూడా దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా క్యాంప్ ఏర్పాటు చేసి,మా ఆరోగ్యం మరియు సంక్షేమానికి తన వంతుగా గొప్ప సహకారం అందిస్తూ ముందుకు సాగుతున్న టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలను ఎల్లపుడు గుర్తుంచుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. వివిధ మండలాల మీడియా మిత్రులతో పాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, రఘు, యాదయ్య, రమేష్ నాయక్ కొండల్ యాదవ్, శ్రీపతి శేఖర్ శ్రీను నాగిళ్లశివ మహేష్ కళ్యాణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం జీవో 51 ని రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు**

**బి. ఆంజనేయులు**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ల్యాండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల మహాసభ యూనియన్ మండల అధ్యక్షులు మహేష్ అధ్యక్షతను సిఐటియు కార్యాలయంలో జరిగినది. మహాసభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ విధానం పేరుతో జీవో నెంబర్ 51 తెలంగాణ ప్రభుత్వ హ్యాంలో తీసుకొచ్చి మందు వలన గ్రామపంచాయతీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా దాని ఉసిత్తడం లేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం రద్దు చేసేదాకా ప్రభుత్వంపై పోరాడుతామని అదేవిధంగా జి పి కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేస్తూ ఇన్సూరెన్స్ 20 లక్షలు కల్పించాలని మరియు వయస్సు అయిపోయి రిటైర్మెంట్ అయ్యే వారికి ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించి పనిచేసే కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉంచుతున్నారని ప్రతినెల 5వ తారీఖు లోపల జీతాలు ఇవ్వాలని కోరారు. మండల మహాసభలో మండల మహాసభలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని సందేశాన్ని ఇచ్చారు. యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ. మల్లయ్య కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. పరశురాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా శంకర్, ఉపాధ్యక్షులు అర్జున్, బాల మైసమ్మ సహాయ కార్యదర్శులు సాయమ్మ వెంకటయ్య కోశాధికారి వెంకటేష్ మరియు 12 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారుడు జగన్ గ్రామపంచాయతీ కార్మికులు చంద్రయ్య మంజుల కృష్ణమ్మ లక్ష్మమ్మ పరశురాములు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్, రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్ల అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి నీ ఆదివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షుడు యాట నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్య నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్ ఈ కార్యక్రమంలో యు వజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, కడ్తాల్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బాల్ రాజు, కాంగ్రెస్ నాయకులు కడప వెంకటేష్, రమేష్ నాయక్, తదితరులు ఉన్నారు

# నాడు వ్యవస్థలను విధ్వంసం చేసిన నాయకులు నేడు చిలక పలుకులు పలుకుతున్నారు

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ అధికారాలను సుప్రీంకోర్టు ప్రశ్నించలేదని, కేవలం సూచనలు మాత్రమే చేసింది. అని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సభా హక్కులు కాపాడేది కేవలం స్పీకర్ మాత్రమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. సుప్రీంకోర్టు తీర్పు తమకు అనుకూలమని బీఆర్ఎస్ నాయకులు తెలివి తక్కువగా మాట్లాడుతున్నారు. అన్నారు బీఆర్ఎస్ నాయకులు సుప్రీంకోర్టు తీర్పును చదవాలి. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు లేదు. పార్టీ మారుతున్న ఎమ్మెల్యేల పట్ల పార్లమెంటే చట్టం తీసుకురావాలని సుప్రీంకోర్టు సూచించింది. కానీ పార్టీ ఫిరాయింపుల విషయంలో సోయి ఉందా అని బీజేపీని సుప్రీంకోర్టు ప్రశ్నించమని విన్నవిస్తున్నాం. 11 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలను కూల్చేసిన చరిత్ర బీజేపీదని కంచే చేను మేసిన చందంగా బీజేపీ, బీఆర్ఎస్ తీరు ఉంది. వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీలోకి మోడీ లాక్కుంటే తెలంగాణలో కేసీఆర్ అదే పని చేశారని ఈ రెండు పార్టీలు ఒకే తాను ముక్కలు. సుప్రీంకోర్టు సూచనను తాము స్వాగతిస్తున్నాం. బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్ మాత్రమేనని ఆపార్టీకి అస్తిత్వమంటూ లేదు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటాం. స్పీకర్ కు కూడా రాజ్యాంగం, అంబేద్కర్ పై పూర్తిగా అవగాహన ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలను బీఆర్ఎస్‌లో విలీనం చేసుకున్న చరిత్ర కేసీఆర్‌ది. గతంలో కాంగ్రెస్, టీడీపీ, బీఎస్పీ, వైఎస్సార్ సీపీ, సీపీఐ సభ్యులను బీఆర్ఎస్ చేర్చుకుంది. ఈ నాలుగు పార్టీలను విధ్వంసం చేసిన బీఆర్ఎస్ ఇవాళ చిలకపలుకులు పలుకుతోంది. కమ్యూనిస్టు పార్టీల అంతం చూడాలని కూడా కేసీఆర్ ప్రయత్నించారు. కానీ మేం అదే పార్టీలతో పొత్తు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బతికించాం. ప్రతిపక్ష హెూదా ఉన్నా అసెంబ్లీకి రాని కేసీఆర్‌పై మేం కూడా కోర్టుకు వెళ్లాలా. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, స్పీకర్ చర్యలు తీసుకోవాలి. ఇందతా తెలంగాణ ప్రజలు గమనించాలి. రాష్ట్రంలో నేను తప్ప మిగతా పార్టీలు ఉండొద్దని గతంలో కక్కుర్తి పడ్డ కేసీఆర్ ఇప్పుడ 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు సానుకూలంగా ఉంటే గగ్గోలు పెడుతున్నారు. సీఎల్పీ నేతగా ఒక దళిత నాయకుడు ఉంటే సహించలేక కేసీఆర్ కాంగ్రెస్ శాసనసభా పక్షాన్ని విలీనం చేసుకున్నారని. దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కేసీఆర్ దళిత వ్యక్తి సీఎల్పీ లీడర్ అయితేసహించలేకపోయారు. అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది. అటువంటి బీఆర్ఎస్ ఇప్పుడు చరిత్రలో మేము సుద్దపూసలమని చెప్పే ప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ కు నష్టం వస్తే రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గుర్తుకు వస్తోందని వారు చేసే సమయంలో రాచరికపోడలతో వెళ్తున్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి సన్మానం

**మైనార్టీ యువజన నాయకుడు మెహరాజ్ అహ్మద్.**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** ఇటీవల నియమితులైన కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా నియమితులైన ఎస్ ఎస్ అన్వర్ ను మండల కేంద్రానికి చెందిన మైనార్టీ యువ నాయకుడు మెహరాజ్ అహ్మద్ ఆదివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెహరాజ్ మాట్లాడుతూ బహుజన నాయకుడు అన్వార్ కి పదవి రావడం పై హర్షం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు రావాలని ఆకాంక్షిచి హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఇటీవల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లుగా నియమితులైన దాసరి గట్టయ్య,అబ్దుల్ రఫీక్ లను శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహ్మద్ జావీద్,హైమద్, ఇక్బాల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## వైద్యం కోసం ఆర్థిక సహాయం



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఇస్లాం నగర్ చెందిన ఖదీర్ కుమార్తె చిన్నారి వైద్య చికిత్స కోసం ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో సేకరించిన రూ, 51 వేలు కమాన్పూర్ డాక్టర్ విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఛత్రపతి శివాజీ యువసేన తమవంతుగా ఆర్థిక సహాయం అందజేస్తూ వారికి అండగా నిలుస్తుండడం అభినందనీయమన్నారు. ఇలాగే ఇకముందు కూడా మరి ఎంతోమందికి చేయూతనించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. తమ వంతు కూడా ఆర్థిక సేవ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగపెల్లి సతీష్, వ్యవస్థాపక అధ్యక్షులు. జంగపెల్లి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు మల్యాల శేఖర్ గౌడ్ వివిధపార్టీ రాజకీయ నాయకులు. మాచగిరి రామన్న, రంగు సత్యనారాయణ గుర్రం లక్ష్మిమల్లు ,గడపకృష్ణమూర్తి, అనవేనా లక్ష్మిరాజాం, కుక్క చంద్రమొగిలి ,మల్లారపు అరుణ్, యువసేన నాయకులు కొత్తపల్లి సతీష్ జంగపెల్లి చిన్న శ్రీనివాస్, తిరుపతి రవి అభి శ్రవణ్ వెంకటేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ సింగ్ నీ పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని టిపిసిసి అధికార ప్రతినిధి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ తండ్రి రతన్ సింగ్ ఠాకూర్ రెండు రోజుల క్రితం మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,గూడూరు శ్రీనివాస్ రెడ్డి వారి నివాసానికి చేరుకొని వారి చిత్ర పటానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో, యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, కాంగ్రెస్ నాయకుడు తులసి రామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## హైకోర్టు జస్టిస్ విజయ్ సేన్ రెడ్డిని కలిసిన కల్వకుర్తి న్యాయవాదులు

**నూతన కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తిలో ప్రస్తుతం నడుస్తున్న కోర్టు భవనం శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉండడంతో కోర్టు విధులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం నుండి నూతన భవన నిర్మాణం కొరకు న్యాయవాదులు తీవ్రంగా కృషి చేయడంతో నూతన భవన నిర్మాణానికి హైకోర్టు వారు అనుమతించారు. కానీ నిధులు విడుదల చేయకపోవడంతో భవన నిర్మాణం ఆలస్యం జరుగుతుంది. ఇట్టి విషయం దృష్టిలో ఉంచుకొని ఆదివారం కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి నాయకత్వంలో హైకోర్టు అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ కమిటీ మెంబర్ జస్టిస్ విజయసేన్ రెడ్డిని కలిసి మెమోరండం, వినతి పత్రం అందజేశారు. తాము జస్టిస్ ను కలిసిన తర్వాత వారు సానుకూలంగా స్పందించారని శిథిలాస్థకు చేరిన భవన ఫోటోలను వీడియోలనుచూసి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నూతన భవన నిర్మాణా నిధులకై తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంట ఏ జి పి వెంకట్ రెడ్డి న్యాయవాదులు భాస్కర్ రెడ్డి ఎస్ మల్లేష్ ఏ మల్లేష్ తదితరులు ఉన్నారు.

# యూరియా కొరతకు ప్రభుత్వమే కారణం

## బిజెపి నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి.



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**తెలంగాణలో యూరియా కొరత, రైతులు పడుతున్న గోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం పెద్దపల్లిలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు 6.12లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంవద్ద 1.76లక్షల యూరియా నిల్వలు ఉన్నాయని, అయినా యూరియా కొరత ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించారు. రైతులకు యూరియా సరిగా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూటగట్టుకుందని గుర్తు చేశారు. రైతుల కన్నీళ్ళతో కాలం వెళ్ళదీస్తున్న ఇరుపార్టీలకు ప్రజలు తగిన గుణపాటం చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, జివిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కనుకుంట్ల జోగేందర్, బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువతా మేలుకో.. మత్తును వదులుకో

**యువత పెడదారులు పట్టకూడదు..**

**మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం..**

**మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీకి అందరూ తరలి రండి..**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..**



**అగ్నిధారన్యూస్ శివపల్లి** యువత మాదకద్రవ్యాలకి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్నారు.యువత సన్మార్గంలో వెళ్లాలంటూ.. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ ..పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 16 తేదీ మంగళవారం మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా ప్రజలకు, యువతకు, పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తూ పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి మొదలై జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎం.బి గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వ్యతిరేకత పై అవగాహన ర్యాలీ కరపత్రాన్ని ఆదివారం సాయంతం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

**ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..**

దేశంలో ఉన్న యువత పెడదారులు పట్టకుండా మాదక ద్రవ్యానికి దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని మనమందరం కలిసి నిర్మిద్దామని అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపి పటిష్టమైన కార్యచరణను చేపడుతున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల వ్యతిరేకత పై అవగాహనను కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి యువతను మేల్కొలిపే చర్యలు అభినందనీయమని అన్నారు. మంగళవారం నిర్వహించే ర్యాలీలో అధిక సంఖ్యలో యువత ప్రజలందరూ పాల్గొని చక్కని సందేశాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్, మండల అధ్యక్షులు ఓజె అజయ్, రాహుల్, జడల రాజు, సోన్నయిటికం శివరామకృష్ణ, కోలిపాక శ్రవణ్, తిరుమలేశ్, అనిల్ రాజేందర్ నాగరాజ్ సతీష్ రాకేష్, మాజీ కౌన్సిలర్ నూగిల్లా మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారికి కఠిన చర్యలు తప్పవు**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ కాలనీ ప్రజలతో మాట్లాడి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్య ఉంటే ఏ సమయం లో అయిన స్థానిక పోలీస్ అధికారులకు, డయాల్ 100 కాల్ చేసి సమాచారం అందించినప్పుడు మంచిర్యాల పట్టణ పోలీస్ వారు వెంటనే ప్రతిస్పందిస్తారని తెలిపారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఆ ప్రాంతం ను పూర్తిగా ఆధీనంలోకి తీసుకొని ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాల కు పాల్పడే వారిని గుర్తించడం కోసం, ఎలాంటి దృవ పత్రాలు లేని వాహనా లను గుర్తించడానికి, అన్ క్లెయిమడ్ వాహనాలు, ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు, తదితర వాటిని చట్ట విరుద్ధంగా అక్రమంగా నిల్వ ఉంచడం, అమ్మడం చేయడం, రవాణా చేసే వారిని గుర్తించడం, అదేవిధంగా ఈ కార్డన్ అండ్ సెర్చ్ మరొక ముఖ్య ఉద్దేశం చట్ట ప్రకారం జీవనం సాగించే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. వారికీ సహాయ సహకారం అందిస్తాం వారికీ అండగా ఉంటాం అన్నారు. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని గారు హెచ్చరించారు. అంతకుముందు చట్ట వ్యతిరేకంగా చేసే చర్యల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై నిఘా లో భాగంగా ఎన్టీఆర్ నగర్ లోని అనుమా నస్పద ప్రాంతాలను ఇండ్లను, ఇంటి పరిసరాలను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ధ్రువపత్రాలు లేనటువంటి వాహనాలను సిజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వనాథ్ మిలటరీ హోటలను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** స్థానిక ఎన్టిపిసిఎఫ్ సెంటర్లలో నూతనంగా నిర్మించ బడిన విశ్వనాథ్ వెజ్/నాన్‌వెజ్ మిలిటరీ హోటల్ ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రామగుండం పట్టణంలో ప్రతిరోజూ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పరిశుభ్రత, నాణ్యతతో కూడిన భోజన సదుపాయాలు అందుబాటులోకి రావడం ఆనందదాయకం. స్థానిక యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టడం శ్లాఘనీయమైన విషయం. అభివృద్ధి, ఉపాధి సృష్టి, పరిశుభ్ర ఆహార పదార్థాల సమకూర్పు ఇవన్నీ సమాజానికి మేలుచేసే అంశాలు. ప్రభుత్వ విధానాలు కూడా ఇలాంటి వ్యాపారవేత్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాయి" అని పేర్కొన్నారు. హోటల్ యాజమాన్యం మాట్లాడుతూ "రామగుండం ప్రజలకు రుచికరమైన వెజ్/ నాన్‌వెజ్ వంటకాలను నాణ్యతతో అందించడమే మా లక్ష్యం. ముందుకు సాగుతామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ని సాల్వతో ఘనంగా సన్మానించారు.ఈ ప్ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, హోటల్ యాజమాన్యం, సిబ్బంది, అభిమానులు, పట్టణ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్ చిన్న కుమారుడు సాయి కుమార్ గౌడ్, కుమారుడు వేదాన్స్ చంద్ర మొదటి పుట్టినరోజు వేడుకలు తలకొండపల్లి వెంకటేశ్వర గార్డెన్లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొని చిరంజీవి వేదాన్ష్ చంద్రను ఆశీర్వదించిన వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ మూర్తి, ఈ కార్యక్రమంలో,మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు ఎం.ఎ. అజీజ్, నాయకులు అశోక్ బాబు,వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డి, జనార్దన్ రెడ్డి, రవి కుమార్, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని ముకురాల గ్రామానికి చెందిన ముద్దమల్ల అంకమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ముకురాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దారమోని గణేష్, కొత్త నరేందర్ రెడ్డి,యాపర్ల నరేందర్ రెడ్డి, నారమల్ల శరత్,మాజీ వార్డు సభ్యులు మల్లేష్, అరవింద్, శ్రీను గౌడ్, సైదులు, వెంకటయ్య, తిరుపతిగౌకారి,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం బలుసులపల్లి తండా గ్రామ పంచాయతీకి చెందిన పాత్లావత్ భాస్కర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది ఈ విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, దాసు నాయక్, హాట్య నాయక్, రవి నాయక్, శ్రీకాంత్ బాలకృష్ణ,మరియు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ మెగా లోక్ అదాలత్ లో 2,737 కేసుల పరిష్కారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** జిల్లా పరిధిలోని వివిధ పోలీస్టేషన్లలో నమోదయి కోర్టు విచారణలో ఉన్న కేసులు 171,డ్రంక్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ యాక్ట్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలుఉల్లంఘించిన కేసులు 514, పెట్టి కేసులు 2007 లిసైబర్ క్రైమ్ 45 కేసులలో 15,10,698 రూపాయలు బాధితుల అకౌంట్ కి రిఫండ్ చేయడం జరిగిందని సంబంధిత బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా ఇలాంటి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి వనపర్తి జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 2,737 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. కోర్టు కానిస్టేబుల్ ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్పై త్వరలో రివార్డ్స్ అందజేస్తామని ఎస్పీ తెలిపారు.

## పలు వివాహ వేదికలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు జిల్లెల చిన్నారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణం ఆరో వార్డుకు చెందిన ఎండి అక్బర్ కుమార్తె వివాహం స్టార్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి పట్టణానికి చెందిన మునీర్ కుమార్తె వివాహం ఆర్‌జి గార్డెన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు ఎండి. ఇర్షాద్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి మాదిగ శక్తి జిల్లా అధ్యక్షుడిగా మల్లేష్



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి,** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం చిన్న తూండ్ల గ్రామానికి చెందిన పులిగంటి మల్లేష్ ను మాదిగ శక్తి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం నియామక పత్రాన్ని మల్లేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ మాదిగలు ఆర్థిక,రాజకీయ, సామాజిక, విద్య ఉద్యోగ,వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందడానికి మాదిగ శక్తి సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,మన్యవార్ కాన్షీరాంల ఆశయాల సాధనకు మాదిగ శక్తి నిరంతరం కృషి చేయాలని మల్లేష్ కు సూచించారు. తనపై నమ్మకంతో నియామకం చేసిన సురేందర్ సన్నీ కి,తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి రవికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశాడు.

## వనపర్తి సివి రామన్ జూనియర్ కాలేజీలో ప్రతిభావంతుల సన్మానం కొత్త విద్యార్థులకు స్వాగతం




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణంలోని సివి రామన్ జూనియర్ కాలేజీలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమాలు జరిగాయి. గత అకాడమిక్ ఇయర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం తో పాటు, ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా అడుగుపెట్టిన విద్యార్థులకు స్వాగత పార్టీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసెట్‌లో రాష్ట్ర స్థాయిలో పదివేల ర్యాంకు లోపు సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానించి, కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. వారికి మెమెంటోలు అందజేయడంతో పాటు, నగదు రూపంలో చెక్కులను కూడా ప్రదానం చేశారు. ముఖ్యంగా, ఆత్మకూరు మండలంలోని మోట్లంపల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబం విద్యార్థిని వెన్నెల ఐపి విభాగంలో చదివి, తెలంగాణ ఎంసెట్‌లో ప్రతిభ కనబరిచి హైదరాబాద్ నారాయణమ్మ యూనివర్సిటీలో సీటు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తెచ్చింది. ఆమెతో పాటు మరికొంతమంది ప్రతిభావంతులైన విద్యార్థులను కూడా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ఉత్సాహాన్ని మరింత పెంచాయి. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సభ్యులు కుమారస్వామి, వెంకటేశ్వర్లు, వీరయ్య, మల్లికార్జున్, ప్రిన్సిపల్ ప్రకాశ్, రమణ, జమీల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్‌గంగ భవన్‌కు కలెక్టరేట్?

**కైలాస్‌నగర్:** నిజాం హయాంలో నిర్మించి సుమారు ఏడున్నర దశాబ్దాల పాటు జిల్లా పాలనకు వేదికైన కలెక్టరేట్ భవనం ఇక చరిత్రకు సాక్ష్యంగా నిలిచిపోనున్నట్లు తెలుస్తోంది. శిథిలావస్థకు చేరిన ఈ భవనంలోని ఏ సెక్షన్ బ్లాక్ బాల్కనీ గురువారం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులతో పాటు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. భవనాన్ని ఆర్‌అండ్‌బీ శాఖ సీఈ రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్యాలయ ముందరి భాగం పటిష్టంగానే ఉన్నట్లుగా భావించినా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తరలించడమే ఉత్తమమని కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇంజినీరింగ్ అధికారుల బృందం సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిన నేపథ్యంలో జిల్లా పాలనాధికారి కూడా తరలింపే ఉత్తమమని భావిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాలతో కలెక్టరేట్‌లోని ఆయా విభాగాల అధికారులు నిర్వహణకు అనువైన భవనాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. శనివారం కొన్నింటిని పరిశీలించి ఫైనల్ కూడా చేశారు. అయితే కలెక్టరేట్ తరలింపుపై మాత్రం రేపటి వరకు స్పష్టత వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జిల్లా పాలనకు కేంద్రబిందువైన కలెక్టరేట్‌ను తాత్కాలికంగా పక్కనే ఉన్న ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పెన్‌గంగ భవన్‌కు మార్చాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అధునాతన వసతులతో కూడిన ఈ భవనం ఇటీవలే నిర్మించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ చాంబర్లతో పాటు అన్ని సెక్షన్ల నిర్వహణకు అనుకూలంగా ఉండనున్నట్లుగా భావిస్తున్నారు. పైగా ప్రస్తుత కలెక్టరేట్‌కు ఆనుకునే ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సైతం అందుబాటులో ఉండనుంది. కలెక్టర్ నిర్ణయం మేరకు కార్యాలయ తరలింపు సోమవారం వరకు స్పష్టతవచ్చే అవకాశముంది.

# వామ్మో.. ప్రైవేట్ దవాఖానలు!

# డెంగీ పేరు చెప్పి హడలెత్తిస్తున్న వైద్యులు

- జ్వర పీడితులకు చుక్కలు
- అవసరం లేకున్నా అడ్డగోలు టెస్టులు
- విచ్చల విడిగా హాస్పిటళ్ల దోపిడీ
- ఎక్కడా కనిపించని ధరల సూచికలు
- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం



**కరీంనగర్ :** కరీంనగర్‌లోని ప్రైవేట్ దవాఖానల్లో ఎక్కడ చూసినా ఇప్పుడు జ్వర పీడితులే కనిపిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల లెక్కల ప్రకారం ప్రతి రోజూ 2 వేల నుంచి 2,500 మంది జ్వరాలతో బాధపడుతూ వివిధ దవాఖానల్లో చేరుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ దవాఖానలకు వెళ్లే జ్వర పీడితుల సంఖ్య 200 నుంచి 250 వరకే ఉంటోంది. మిగతా వాళ్లంతా ప్రైవేట్‌ను నమ్ముకొని వెళ్తే జేబులు ఖాళీ అవుతున్నాయి. జ్వరంతో బాధపడుతూ ఏ ప్రైవేట్ దవాఖానకు వెళ్లినా రూ.వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు. నిజానికి జ్వరంతో బాధపడే రోగులకు మూడు రోజుల తర్వాత టెస్టు చేస్తే గానీ అది ఏ జ్వరమో బయటికి రాదు. అది కూడా సీబీపీ (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) వంటి సాధారణ టెస్టు చేస్తే సరిపోతుంది. దీంతో పలు రకాల కంప్లేంట్స్ బయటపడే అవకాశాలుంటాయి. కానీ, కరీంనగర్‌లో జ్వరంతో బాధపడుతూ వచ్చిన ప్రతి ఒక్కరికీ చాలా మంది ప్రైవేట్ వైద్యులు రకరకాల టెస్టులు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. టైఫాయిడ్, మలేరియా టెస్టులే కాకుండా లివర్ ఫంక్షన్ పేరిట ఎల్‌ఎఫ్‌టీ, కిడ్నీ ఫంక్షన్ పేరిట ఆర్‌ఎఫ్‌టీ వంటి వైద్య పరీక్షలు అదనంగా చేయిస్తున్నారు. ఇందులో ఏమీ తేలకుంటే చివరికి విటమిన్ పరీక్షలు కూడా చేయిస్తున్నారు. మామూలు జ్వరంతో వస్తే ఇన్ని టెస్టులేమిట్రా దేవుడా? అని రోగులు లబోదిబోమంటున్నారు. వైద్యులందరూ కూడబలుక్కున్నట్లు రోగులు ఏ ప్రైవేట్ దవాఖానకు వెళ్లినా ఇవే అనుభవాలు ఎదురవుతున్నాయి.

**ఐసీయూ.. ఇదో రకం దోపిడీ**

జ్వరం హై టెంపరేచర్‌లో ఉండి దవాఖానలో చేరితే చాలు.. ఐసీయూలోకి మార్చేస్తున్నారు. జ్వర పీడితులకు అక్కడ చేసే ప్రత్యేక చికిత్సంటూ ఏమీ ఉండదు. జ్వరం తగ్గడానికి యాంటీబయాటిక్, బలం కోసం ఫ్లూయిడ్స్, విటమిన్ మెడిసిన్ ఇస్తారు. దీనికి ప్రైవేటు దవాఖానల్లో డాక్టర్, నర్సింగ్, క్లీనింగ్ చార్జీలు వేసి రోజుకు రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని కార్పొరేట్ దవాఖానల్లో అయితే ఇంతకంటే ఎక్కువే వసూలు చేస్తున్నారు. రోజుకు రూ.50 వేలు వసూలు చేసే దవాఖానలు కూడా కరీంనగర్‌లో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఎన్ని ఎక్కువ రోజులుంటే అంత వస్తాయని భావించే కొన్ని ప్రైవేట్ దవాఖానలు జ్వర పీడితులను పీల్చి పిప్పి చేస్తున్నాయి. మరోవైపు వైద్యులకు కమీషన్లు ఇచ్చే డయాగ్నోస్టిక్ సెంటర్లు నిత్యం కిటకిటలాడుతున్నాయి.

**కనిపించని ధరల బోర్డులు**

ప్రైవేట్ దవాఖానల్లో అందించే సేవలకు దేనికి ఎంత చార్జి చేస్తారనేది సూచిస్తూ ధరల పట్టికలు ప్రదర్శించాలని ప్రభుత్వ పరంగా ఆదేశాలున్నాయి. కానీ, అనేక దవాఖానల్లో ఈ బోర్డులు ఎక్కడా కనిపించడం లేదు. గతంలో ఇలాంటి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకుని ప్రతి ప్రైవేట్ దవాఖానలో ధర బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నారు. కానీ, ఇప్పుడు పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తే తప్ప ఈ దోపిడీకి అడ్డుకట్ట పడే పరిస్థితి కనిపించడం లేదు.

**రక్త కణాలు తగ్గితే డెంగీనట**

జ్వరం వచ్చినపుడు సహజంగా తెల్ల రక్త కణాలు తగ్గుతుంటాయి. జ్వరం తగ్గిన తర్వాత మళ్లీ పెరుగుతాయి. కానీ, కొందరు వైద్యులు డెంగీ లక్షణాలున్నాయని జ్వర పీడితులను బయపెడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంత పెద్ద ప్రైవేట్ దవాఖాన అయినా డెంగీ నిర్ధారించడానికి లేదు. కానీ, కరీంనగర్‌లోని కొన్ని ప్రైవేట్ దవాఖానలు మాత్రం ర్యాపిడ్ టెస్టులు నిర్వహించి డెంగీ లక్షణాలున్నట్లు జ్వర పీడితులను భయపెడుతున్నట్లు తెలుస్తోంది. కొందరు మాత్రం నిబంధనల ప్రకారం ర్యాపిడ్ టెస్టులో డెంగీ లక్షణాలు ఉంటే ఆ రక్త నమూనాలను ప్రభుత్వ దవాఖానకు పంపిస్తున్నారు. ప్రభుత్వ వైద్యులు డెంగీ జిల్లాలో అంత విస్తృతం కాలేదని చెబుతుంటే, ప్రైవేట్ వైద్యులు మాత్రం రక్త కణాలు తగ్గితే చాలు డెంగీ పేరు చెప్పి జ్వర పీడితులను భయానికి గురి చేస్తున్నట్లు తెలుస్తోంది.

జ్వరంతో బాధ పడే ప్రతి ఒక్కరికీ ఒళ్లు నొప్పులు ఉండడం సహజం. ఇంత మాత్రానికే కొందరు చికెన్ గున్యా టెస్టులు కూడా చేయిస్తున్నట్లు తెలుస్తోంది. జ్వరంతో బాధపడే వారిలో కొందరికి కడుపు నొప్పి కూడా ఉంటుంది. దీనికి అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు తప్పని సరిగా చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ఒక రోగికి ఎన్ని టెస్టులు చేయించాలో అన్ని చేయించుకుంటే గానీ కొందరు వైద్యులు మందులు రాయడం లేదు. ఈ టెస్టులన్నీ చేయాలంటే ఎంత లేదన్నా రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు అవుతుందని జ్వర పీడితులు వాపోతున్నారు. తీరా అన్నీ నార్మలే ఉన్నాయని, సాధారణ జ్వరానికి రూ.2 వేల వరకు మందులు రాస్తున్న తీరు ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# మున్సిపాలిటీల్లో ఇళ్ల లబ్ధిదారులకు ముప్పుతిప్పలు



**ఇల్లెందు :** భద్రాద్రి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో బేస్‌మెంట్ల నిర్మాణాలు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడత రూ.లక్ష బిల్లు ఇంకా మంజూరు కాలేదు. దీంతో లబ్ధిదారులందరూ ముప్పుతిప్పలు పడుతున్నారు. నిర్మాణాలు పూర్తిచేసి 50 రోజులవుతున్నా మొదటి విడత బిల్లులు జమ కాకపోవడంతో తదుపరి నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. దీంతో అప్పటికే ఉన్న పాత ఇళ్లను కూల్చివేసి కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు.. ఆ పక్కనే గుడారాలు వేసుకొని నివసిస్తున్నారు. ఇటీవలి వర్షాలకు వారు ఆ గుడారాల్లో అష్టకష్టాలు పడుతున్నారు. మొదటి విడత బిల్లులు వస్తే తదుపరి నిర్మాణాలను వేగిరం చేసి త్వరగా గృహప్రవేశాలు చేసుకోవచ్చనుకున్న లబ్ధిదారులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. ప్రభుత్వం పెట్టిన షరతులు, హౌసింగ్ అధికారులు చెబుతున్న కారణాలు లబ్ధిదారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. 'అన్ని తిప్పలు పెట్టేకంటే అసలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోయినా మంచిదేమో' అనుకుంటూ అరిగోస పడుతున్నారు. పేదల సొంతింటి కలను తామే నిజం చేస్తామంటూ గొప్పలకు పోయిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. నిబంధనల పేరుతోనూ, బిల్లుల జాప్యంతోనూ లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తోంది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారుల గోస అంతా ఇంతా కాదు. భద్రాద్రి జిల్లాలో కొత్తగూడెం (పాల్వంచతో కలిపి మున్సిపల్ కార్పొరేషన్), ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట మున్సిపాలిటీలున్నాయి. వీటిల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల్లో 241 మంది బేస్‌మెంట్ లెవెల్ వరకూ నిర్మాణాలు పూర్తిచేశారు. అయితే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బేస్‌మెంట్ నిర్మాణం పూర్తయిన (యాప్‌లో ఫొటోను అప్‌లోడ్ చేశాక) వారం రోజుల్లోనే (అంటే ప్రతీ సోమవారం) ప్రతి లబ్ధిదారుడికీ మొదటి విడత కింద రూ.లక్ష బిల్లు అతడి బ్యాంకు ఖాతాలో జమ కావాల్సి ఉంది. కానీ మున్సిపాలిటీల్లోని లబ్ధిదారులు బేస్‌మెంట్ లెవెల్ నిర్మాణాలు పూర్తిచేసి 50 రోజులవుతున్నా మొదటి విడత బిల్లులు మాత్రం ఇంత వరకూ మంజూరు కావడం లేదు.

**మున్సిపాలిటీల డేటా ఆన్‌లైన్‌లో లేదట..**

పట్టణాల్లో బేస్‌మెంట్ లెవెల్ నిర్మాణాలు పూర్తయినప్పటికీ మొదటి విడత రూ.లక్ష బిల్లు రాకపోవడంతో తదుపరి నిర్మాణాలు నిలిచిపోయాయి. అయితే, తాము బేస్‌మెంట్ నిర్మాణాలు పూర్తిచేశామంటూ 50 రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. వారు అనేక కారణాలు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీల్లోని ఇందిరమ్మ ఇళ్ల డేటా ఆన్‌లైన్‌లో కన్పించడం లేదంటూ ఏఈలు చెబుతున్నారు. తన పైఅధికారిని కనుక్కుందామంటే డీఈ సుబ్రహ్మణ్యం జూలై 31న రిటైర్మెంట్ అయ్యారు. దీంతో ఈ సమస్యను ఏఈలంతా కలిసి హౌసింగ్ పీడీ దృష్టికి తీసుకెళ్లారు. అక్కడా ఆ సమస్యకు పరిష్కారం లభించలేదు. దీంతో లబ్ధిదారులంతా కలిసి తమ సమస్యను కలెక్టర్ దృష్టికి, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ కూడా ఫలితం లేకపోవడంతో లబ్ధిదారులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.

**గడ్డ కడుతున్న సిమెంట్.. తుప్పు పడుతున్న ఐరన్..**

50 రోజులైనా బిల్లులు రాకపోవడం, తదుపరి నిర్మాణాలు ముందుకు సాగే అవకాశం లేకపోవడం వంటి కారణాలు.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మరికొన్ని తిప్పలు తెచ్చిపెడుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం తెచ్చిన సిమెంట్ బస్తాలు.. ఇటీవలి వర్షాలకు, తేమకు గడ్డ కడుతున్నాయి. ఆరు బయట ఉంచిన ఐరన్ కూడా వర్షాలకు తడిచి తుప్పు పడుతోంది. దీంతో తుప్పు పట్టిన ఇనుము పటిష్టతను కోల్పోవడం, గడ్డ కట్టిన సిమెంట్ పనికి రాకపోవడం వంటి కారణాలతో పేదలైన లబ్ధిదారులు ఆర్థికంగా కూడా నష్టపోవాల్సి వస్తోంది. ఇప్పటికే అప్పులు తెచ్చుకొని బేస్‌మెంట్లు నిర్మించుకున్న నిరుపేదలకు.. బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం మరిన్ని ఇబ్బందులను, మరింత నష్టాన్ని తెచ్చిపెడుతుండడం గమనార్హం.

**బిల్లులు వస్తేనే కదా ఇంటి నిర్మాణం పూర్తయ్యేది?**

నాకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ లెవెల్ పూర్తిచేశాను. ఆ వెంటనే మొదటి విడత బిల్లు జమ చేస్తే తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించేదాన్ని. కానీ 45 రోజులవుతున్నా ఇంత వరకూ నాకు మొదటి విడత రూ.లక్ష బిల్లు మంజూరు కాలేదు. రోజూ ఎదురుచూస్తున్నాను. మా వద్ద ఉన్న డబ్బులతో బేస్‌మెంట్ నిర్మించాము. ప్రభుత్వం ఈ బిల్లు ఇస్తేనే కదా ఆపైన పనులు మొదలు పెట్టేది? ఏదీ లేకపోవడంతో తెచ్చిన సిమెంట్‌ను, ఐరన్‌ను కాపాడుకోలేకపోతున్నాము.

# రైతులకు యూరియా అందజేయాలని బీఆర్ఎస్ రాస్తారోకో



**ఇచ్చోడ :** రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా అందజేయాలని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు రాస్తారొకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి రైతులకు యూరియా ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని ఆరోపించారు. రైతులకు సరిపడ యూరియా అందక రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఎన్ని ఎకరాలు ఉన్న పట్టాకు రెండే యూరియా బస్థాలు ఇస్తున్నారని, యూరియాతో పాటు బలవంతంగా నానో యూరియా బాటిల్ ఇస్తున్నారని ఆరోపించారు. నానో యూరియా బాటిల్ తీసుకుంటేనే యూరియా ఇస్తామని అధికారులు రైతులను సతాయిస్తున్నారని పేర్కొన్నారు. ఎటువంటి షరతులు లేకుండా రైతులకు సరిపడ యూరియా అందజేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా కేసీఆర్ కేటీఆర్, ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నాయకత్వంలో ఇచ్చోడా మండల కేంద్రం రాస్తారొకో చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, సర్పంచ్ పాండురంగ్, నర్వాడే రమేష్, మహముూద్, గణేష్, ప్రవీణ్ , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .

## బిజినెస్

# సన్నగిల్లిన వడ్డీరేట్ల తగ్గింపు అవకాశాలు

### జోరుగా ఐటీ రిటర్న్‌ల ఫైలింగ్



ఐటీ రిటర్న్‌ల ఫైలింగ్ ప్రక్రియ జోరందుకుంది. 2025-26 అసెస్‌మెంట్ ఇయర్ (ఏవై)కు సంబంధించి ఇప్పటి వరకు ఆరు కోట్లకు పైగా ఐటీ రిటర్న్‌లు దాఖలైనట్టు ఆదాయ పన్ను (ఐటీ) శాఖ శనివారం ప్రకటించింది. వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), ఆడిట్ అవసరం లేని సంస్థలు సోమవారం లోగా పెనాల్టీ లేకుండా తమ ఐటీ రిటర్న్‌లు ఫైల్ చేయవచ్చు. 'ఇప్పటి వరకు ఆరు కోట్లకుపైగా ఐటీ రిటర్న్‌లు ఫైల్ అయ్యాయి. ఫైల్ అయినా రిటర్న్‌లను ఇంకా లెక్కిస్తున్నాం. ఈ మైలురాయిని అందుకునేందుకు సహకరించిన పన్ను చెల్లింపుదారులు, వృత్తి నిపుణులకు కృతజ్ఞతలు' అని ఐటీ శాఖ సామాజిక మా?ధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేసింది. రిటర్న్‌ల ఫైలింగ్, పన్ను చెల్లింపులు, ఇతర విషయాల్లో పన్ను చెల్లింపుదారులకు అవసరమైన సాయం అందించేందుకు తమ 'హెల్ప్ డెస్క్' 24 గంటలూ పని చేస్తున్నట్టు ఐటీ శాఖ తెలిపింది. ఇంకా తమ రిటర్న్‌లు ఫైల్ చేయని వ్యక్తులు, సంస్థలు సోమవారం వరకు వేచి చూడకుండా వెంటనే తమ రిటర్న్‌లు ఫైల్ చేయాలని ఐటీ శాఖ కోరింది.

### ఫ్లిప్‌కార్ట్‌కు నష్టం.. మింత్రాకు లాభం




గత ఆర్థిక సంవత్సరంలో ఈ%-%కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇండియా నష్టం మరింత పెరిగి రూ. 5,189 కోట్లకు చేరింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు రూ. 4,248 కోట్లుగా నమోదయ్యాయి. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాం టోఫ్లర్ ప్రకారం.. తాజాగా ఆదాయం రూ. 70,542 కోట్ల నుంచి 17 శాతం పెరిగి రూ. 82,787 కోట్లకు చేరింది. మొత్తం వ్యయాలు 17 శాతం పెరిగి రూ. 88,121 కోట్లకు చేరాయి.

మింత్రా లాభం జూమ్..

ఫ్యాషన్, లైఫ్‌స్టయిల్ ఈ%-%కామర్స్ సంస్థ మింత్రా డిజైన్స్ గత ఆర్థిక సంవత్సరంలో రూ. 548 కోట్ల లాభం ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో నమోదైన రూ. 31 కోట్లతో పోలిస్తే ఇది అనేక రెట్లు అధికం కావడం గమనార్హం. మరోవైపు, సమీక్షాకాలంలో సంస్థ ఆదాయం రూ. 5,122 కోట్ల నుంచి 18 శాతం వృద్ధి చెంది రూ. 6,043 కోట్లకు చేరింది.

### ద్రవ్యోల్బణం పెరగడం వల్లనే అంటున్న ఎస్బీఐ రిసర్చ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13: ధరల సూచీ మళ్లీ ఎగబాకడంతో వచ్చే నెల రిజర్వు బ్యాంక్ సమీక్షలో కీలక వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేవని ఎస్బీఐ తన రిసర్చ్ నివేదికలో వెల్లడించింది. ఆగస్టు నెలకుగాను రిటైల్ ధరల సూచీ రెండు శాతం పైకి ఎగబాకింది. అక్టోబర్ సమీక్షలో వడ్డీరేట్లను ముట్టుకోకపోవచ్చని, అలాగే డిసెంబర్ సమీక్షలోనూ రేట్లను తగ్గించే అవకాశాలు కనిపించడం లేదని తెలిపింది. జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆహారేతర ద్రవ్యోల్బణ సూచీ మరింత దిగిరానున్నదని అభిప్రాయపడింది. పలు రాష్ట్రాల్లో వర్షాలు అధికంగా కురియడంతో గత నెలలో ఆహార పదార్థాల ధరలు భగ్గుమన్నాయని, ముఖ్యంగా కూరగాయలు, కోడిగుడ్లు, మాంసం, చేపల ధరలు భారీగా పెరగడంతో వరుసగా




తొమ్మిది నెలలుగా తగ్గుతూ వచ్చిన ధరల సూచీ మళ్లీ ఎగబాకింది. కీలక వస్తువులపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి లేదా సున్నాకు తగ్గించింది. ఈ నిర్ణయంతో ద్రవ్యోల్బణ సూచీ 25-30 బేసిస్ పాయింట్లు తగ్గే అవకాశం

## కొత్త ఉద్యోగాలకు ఓకే కానీ..

# టెకీల ఆలోచనలు

చాలా మటుకు టెక్నాలజీ నిపుణులు కొత్త అవకాశాలపై ఆసక్తిగా ఉన్నప్పటికీ .. ఉద్యోగాల ఎంపిక విషయంలో మాత్రం ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. తమ లక్ష్యాలు, కెరియర్ పురోగతి, శారీరక .. మానసిక ఆరోగ్ లాంటి అంశాలకు సదరు ఉద్యోగం ఎంత వరకు దోహదపడుతుందనేది బేరీజు వేసుకుంటున్నారు. దేశీ టెకీలపై గ్లోబల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ మైఖేల్ పేజ్ రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం అంతర్జాతీయంగా అత్యంత ఆత్మవిశ్వాసంతో, ఉద్యోగాల ఎంపికలో లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్న టెక్ నిపుణుల్లో భారతీయ ప్రొఫెషనల్స్ కూడా ఉన్నారు. దీనికి సంబంధించిన సర్వేలో భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సుమారు 5,000 మంది ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు. భారతీయ ప్రొఫెషనల్స్‌లో 94 శాతం మంది కొత్త అవకాశాలపై ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు.

**మరిన్ని విశేషాలు..**

అంతర్జాతీయంగా అవకాశాలను పరిశీలించాలనే ఆలోచనే తాము ఉద్యోగాలు మారడానికి ప్రేరణగా ఉంటుందని 39 శాతం మంది టెకీలు తెలిపారు. మెరుగైన జీతం, వృద్ధి అవకాశాలు కారణమని 31 శాతం మంది చెప్పారు.

వెసులుబాటు విషయంలో టెక్ నిపుణులు ఏమాత్రం రాజీపడటం లేదు. 26 శాతం మంది సరళతరమైన పని విధానాలకు ప్రాధాన్యమిస్తున్నారు. ఒకవేళ మాటిమాటికీ ఆఫీసుకు రమ్మంటే ఉద్యోగాన్ని కూడా విడిచిపెట్టేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామని 45 శాతం మంది తెలిపారు.

23 శాతం మంది తమ ప్రస్తుత వేతనాలపై అసంతృప్తిగా




ఉన్నారు. 20 శాతం మంది చురుగ్గా శిక్షణ పొందుతున్నారు. అర్థవంతమైన పని, కెరియర్లో వృద్ధి అవకాశాలకు ప్రాధాన్యతనివ్వడానికి మొగ్గు చూపుతున్నారు.

టెక్ నిపుణులు, ఉద్యోగాలను ఎంచుకోవడంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్న నేపథ్యంలో కంపెనీలు కూడా కేవలం మెరుగైన వేతనాన్ని ఇవ్వజూపడానికే పరిమితం కాకుండా వెసులుబాటు, వృద్ధి అవకాశా ల్లాంటివి కూడా ఆఫర్ చేయాల్సి వస్తోంది.

హైబ్రిడ్ పని, ఏఐ సన్నద్ధతపై పెట్టుబడులు, నమ్మకం..పారదర్శకతకు పెద్దపీట వేసే సంస్కృతిని పెంపొందించే కంపెనీలు టాప్ ప్రతిభావంతులను ఆకర్షించడంతో పాటు పోటీ మార్కెట్లోను గట్టిగా నిలబడటానికి వీలుంటుంది.

### న్యూమోనియా కోసం దేశీయ ఔషధం




**హైదరాబాద్** : హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఓధ్ లైఫ్‌సైన్సెస్ పిల్లల్లో వచ్చే న్యూమోనియా వ్యాధి చికిత్స కోసం దేశీయ పరిజ్ఞానంతో ప్రత్యేక ఔషధాన్ని అభివృద్ధి చేస్తోంది. ఎవోనెమ్-04 పేరుతో అభివృద్ధి చేస్తున్న ఈ ఔషధానికి కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖకు చెందిన టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డు (టీడీబీ) రూ.19.5 కోట్లు మంజూరు చేసింది. ప్రీ క్లినికల్ పరీక్షలు పూర్తయిన ఈ ఔషధాన్ని త్వరలోనే మనుషులపై పరీక్షిస్తామని కంపెనీ తెలిపింది. ఎవోనెమ్-04 అనే ఈ యాంటీబయోటిక్ నెబ్యులైజేషన్ సస్పెన్షన్ ఔషధం పిల్లల్లో వచ్చే న్యూమోనియాను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేయడంతో పాటు యాంటీమైక్రోబియల్ రెసిస్టెంట్‌గానూ పని చేస్తుందని కంపెనీ తెలిపింది. మన దేశంతో పాటు అనేక దేశాల్లో పిల్లలను కబళిస్తున్న అనారోగ్య సమస్యల్లో న్యూమోనియా ఒకటి. అందుబాటు ధరలో లభించే తమ ఎవోనెమ్-04 ఔషధం ఈ సమస్యను అధిగమించడంలో సమర్థవంతంగా

# ప్రపంచ రికార్డు బద్దలు కొట్టిన భారత ఓపెనింగ్ జోడి

ఆస్ట్రేలియాతో వన్డేలో భారత మహిళా క్రికెట్ జట్టు ఓపెనర్లు స్మృతి మంధాన ప్రతీకా రావల్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఇద్దరూ అర్ధ శతకాలతో చెలరేగి వందకు పైగా పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. ఈ క్రమంలోనే పాతికేళ్లుగా బెలిండా క్లార్క్- లిసా కైట్లీ పేరిట ఉన్న వన్డే ప్రపంచ రికార్డును స్మృతి- ప్రతీకా బద్దలు కొట్టారు. కాగా మహిళల వన్డే ప్రపంచకప్-2025 సన్నాహకాల్లో భాగంగా భారత్- ఆస్ట్రేలియా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడుతున్నాయి. ఇందులో భాగంగా చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్‌లో ఆదివారం నాటి తొలి వన్డేలో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు ప్రతీకా రావల్ (96 బంతుల్లో 64), స్మృతి మంధాన (63 బంతుల్లో 58) అర్ధ శతకాలతో అదరగొట్టగా.. వన్‌డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ (57 బంతుల్లో 54) కూడా హాఫ్ సెంచరీతో ఆకట్టుకుంది. అయితే, మిగతా వారంతా తేలిపోయారు.

**281 పరుగులు**


కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 11, జెమీమా రోడ్రిగ్స్ 18 పరుగులు మాత్రమే చేయగా.. రిచా ఘోష్ 25, దీప్తి శర్మ 20 (నాటౌట్) ఫర్వాలేదనిపించారు. రాధా యాదవ్ 19 పరుగులు చేసింది. ఈ క్రమంలో నిర్ణీత 50 ఓవర్లలో భారత జట్టు ఏడు వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో మేగన్ షట్ రెండు వికెట్లు పడగొట్టగా.. కిమ్ గార్త్, అన్నాబెల్ సదర్‌లాండ్, అలనా కింగ్, తాహిలా మెగ్రాత్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. గతేడాది నుంచి భారత జట్టు ఓపెనర్లుగా వస్తున్న స్మృతి మంధాన- ప్రతీకా రావల్ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నారు. ఇప్పటికే మహిళల వన్డే క్రికెట్‌లో అత్యుత్తమంగా 84.66 సగటుతో వెయ్యి పరుగులు



చేసిన తొలి జంటగా వీరు చరిత్రకెక్కారు. తాజాగా మరో వరల్డ్ రికార్డును స్మృతి- ప్రతీకా తమ పేరిట లిఖించుకున్నారు. ఓ క్యాలెండర్ ఇయర్‌లో ఏ వికెట్‌కైనా అత్యధిక పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన జోడీగా నిలిచారు. ఆసీస్‌తో తొలి వన్డే సందర్భంగా స్మృతి- ప్రతీకా ఈ రికార్డు నమోదు చేశారు. కాగా 2025లో ఇప్పటి వరకు స్మృతి- ప్రతీకా కలిసి 958 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అంతకుముందు.. 2000 సంవత్సరంలో బెలిండా క్లార్క్- లీసా కేట్లీ (ఆసీస్) 905 పరుగుల పార్ట్‌నర్‌షిప్ సాధించగా.. స్మృతి- ప్రతీకా తాజాగా వారిని అధిగమించారు. అంతేకాకుండా.. భారత మహిళా వన్డే క్రికెట్‌లో తక్కువ ఇన్నింగ్స్‌లోనే ఎక్కువసార్లు 100 ప్లస్ ఓపెనింగ్ గణాంకాలు నమోదు చేసిన క్రికెటర్లుగా స్మృతి- ప్రతీకా చరిత్రకెక్కారు. జయా శర్మ- కరుణా జైన్ 25 ఇన్నింగ్స్‌లో ఐదుసార్లు వందకు పైగా భాగస్వామ్యం సాధించగా.. స్మృతి- ప్రతీకా 15 ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ అందుకున్నారు.

### హై జంప్ ఫైనల్లో సర్వేశ్..
### తొలి భారతీయుడిగా రికార్డు

ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత హై జంపర్ సర్వేశ్ కుశారే చరిత్ర సృష్టించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ పోటీల్లో సత్తా చాటుతూ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. టోక్యో ఒలింపిక్స్ విజేత గియన్‌మార్కో తంబేరిని వెనక్కి నెట్టిసి పతకానికి మరింత చేరువయ్యాడు. తద్వారా భారత్ నుంచి ఈ విభాగంలో ఫైనల్ చేరిన తొలి పురుష అథ్లెట్‌గా రికార్డు నెలకొల్పాడు సర్వేశ్. జపాన్ రాజధాని టోక్యో వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో సర్వేశ్ కుశారే కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో తన బలాన్నంతా కూడదీసుకొని జంప్ చేశాడు. ఫైనల్ అర్హతకు నిర్దేశించిన 2.16 మీటర్ల ఎత్తు దూకడంలో తొలి ప్రయత్నంలో విఫలం అయినప్పటికీ.. ఒత్తిడికి లోనవ్వలేదు సర్వేశ్. రెండో ప్రయత్నంలో 2.2 5 మీటర్ల ఎత్తు దుమికి ఫైనల్ బెర్తు సాధించాడు. సర్వేశ్‌తో కలిపి 13 మంది ఫైనల్ బెర్తు సొంతం



చేసుకున్నారు. పతక వేటలో భారత స్టార్ మెరుగైన ప్రదర్శన చేయాలని యావత్ భారతం కోరుకుంటోంది.

## స్పోర్ట్స్

### టీమిండియానే ఫేవరెట్.. ఈ రెండు వ్యూహాలతోనే పాక్‌కు చెక్ పెడుతాం..!

భారత్, పాకిస్థాన్ మధ్య ఆసియా కప్ ఫైట్‌కు మరికొన్ని గంటల్లో తెరలేవనుంది.

అబుదాబీ వేదికగా రాత్రి 8 :00 గంటలకు దాయాది జట్లు లీగ్ దశ మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి.




ఎప్పటిలానే ఈసారి కూడా చిరకాల ప్రత్యర్థుల మ్యాచ్‌పై ఉత్కంఠ నెలకొంది. అయితే%ౌ% మూడేళ్ల క్రింత టీ20 వరల్డ్ కప్‌లో.. రెండేళ్ల కింద స్వదేశంలో పాక్‌ను మట్టికరిపించిన టీమిండియా అదే జోరు చూపాలనే కసితో ఉంది. అందుకు తమ వద్ద రెండు వ్యూహాలు ఉన్నాయంటున్నాడు అసిస్టెంట్ కోచ్ రియాన్ డస్చేట్ ఇంతకూ అవేంటో తెలుసా..? 'ఆసియా కప్ వంటి మెగా టోర్నీల్లో మ్యాచ్ రోజు వ్యూహాల్ని ఎలా అమలు చేస్తాం? అనేది చాలా కీలకం. ఈ మధ్యకాలంలో భారత జట్టు ఫామ్ బట్టి నేను నిజాయతీగా చెబుతున్నా.. ఈసారి టీమిండియానే ఫేవరెట్. పాక్‌తో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ అయినా, బౌలింగ్ అయినా మా వ్యూహాత్మకంగా ముందుకెళ్తాం. బ్యాటింగ్ అనుకోండి 120 బంతులు ఆడడం మీదే ఆటగాళ్ల దృష్టి పెడుతారు. అదే బౌలింగ్ చేయాల్సి వస్తే.. 20 ఓవర్లు మెరుగ్గా, నిలకడగా బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. అందుకే.. టీమిండియా క్రికెటర్లు అంచనాలకు తగ్గట్టు రాణించేందుకు సిద్ధమవుతున్నారు' అని అసిస్టెంట్ కోచ్ పేర్కొన్నాడు. అలానే ప్రత్యేక సన్నద్ధత కూడా చేయడం లేదని కోచ్ గౌతం గంభీర్ జట్టు సభ్యులకు గేమ్ ప్లానింగ్ వివరించడానికి చెప్పాడీ సహాయక కోచ్. 'ఆసియా కప్‌లో మాకు ప్రతి మ్యాచ్ కీలకమే. పాక్‌తో మ్యాచ్ కూడా అలాంటిదే. అందుకే ఈ వారంలో భారత ఆటగాళ్లు క్రొత్త ప్రయోగాలు ఏమీ చేయలేదు. పాక్‌తో ఆడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నా సరే.. బీసీసీఐ, ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తూ ముందుకు సాగుతున్నాం' అని డస్చేట్ వివరించాడు.

**టీమిండియా 10 విజయాలు**

ఆసియా కప్‌లో ఇప్పటివరకూ భారత్, పాక్ జట్లు 19 సార్లు తలపడ్డాయి. ప్రత్యర్థిని వణికిస్తూ టీమిండియా 10 విజయాలు సాధించింది. ఆరింటా ఓడగా.. మూడు మ్యాచుల్లో ఫలితం తేలలేదు. పదిహేడో సీజన్‌లో ఆదివారం రాత్రి దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, పాక్ తలపడనున్నాయి. రాత్రి 730 గంటలకు టాస్ పడనుంది. 8 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com